

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 6 జనవరి 2026 · పేజీలు 12

## రూ.30 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడండి

**నకిలీ పట్టాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి · కలెక్టర్ కార్యాలయం వద్ద చిగురువాడ గ్రామస్తుల నిరసన**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 'తిరుపతి రూరల్ మండలం పరిధిలో సుమారు రూ.30కోట్లు విలువైన 3 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయడానికి భూ ఆక్రమణ దారులు ప్రయత్నం చేస్తున్నారని, విలువైన భూమిని ఆక్రమణ దారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ చిగురువాడ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా చిగురువాడకు చెందిన 9వ వార్డు సభ్యులు ముచ్చేలి కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకుని డీఆర్ఓ నరసింహులుకు వినతి పత్రం అందించారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు నిలబడి రెవెన్యూ అధికారుల తీరుకు వ్యతిరేఖంగా నిరసన వ్యక్తం చేశారు. అలాగే తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి రూరల్ తహాశీల్దారు జనార్ధన్ రాజులను కలసి వినతులు సమర్పించారు. ఆ ప్రభుత్వ భూమిని

మిగతా 2లో..

## చదువే ఆయుధం..

**విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లోనూ రాణించాలి**

**గూడూరు ఎమ్మెల్యే పాశం**



4 లో






ఉత్తీర్ణులై పీజీ పూర్తి చేశాం... కానీ దానిని చెప్పుకోవడానికి పట్టా తీసుకునేందుకు అదృష్టం లేక పలువురు విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. మరింత ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. అయితే ఎస్వీయూ అధికారులు మాత్రం స్నాతకోత్సవం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రెండున్నర ఏళ్ల గడిచిన ఎస్వీయూ అధికారులు పట్టా పండుగ ఊసే ఎత్తడం లేదని మండిపడుతున్నారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన వీసీ నర్సింగరావు స్నాతకోత్సవం జరిపేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**



## స్నాతకోత్సవానికి పట్టభద్రుల పడిగాపులు

**రెండున్నరేళ్లు గడుస్తున్నా పట్టించుకోని ఎస్వీయూ అధికారులు**

**పట్టాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది విద్యార్థులు**

గత మూడేళ్లుగా ఎస్వీయూలో స్నాతకోత్సవం చేపట్టకపోవడంతో ఉత్తీర్ణులైన పట్టాలు అందుకోలేక ఎంతోమంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. మాజీ వీసీ రాజారెడ్డి హయాంలో 2020-21, 22 రెండు సంవత్సరాల కాలానికి స్నాతకోత్సవం నోటిఫికేషన్ విడుదల చేశారు. విద్యార్థులు ఆనందంతో స్నాతకోత్సవం చేపడితే పట్టాలు వస్తాయని ఆనందించారు. ఆ తర్వాత వచ్చిన విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల సమీకరణలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో కొన్ని కారణాలవల్ల ఆయన రాజీనామాతో స్వల్ప కాలంలో వైదలగుడంతో విద్యార్థుల ఆనందం ఆవిరిపోయింది. అనంతరం ఇన్చార్జి విసిగా సీనియర్ ఆచార్యులైన అప్పారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయితే ఆయన కూడా పరిపాలనలో ఏమాత్రం పూర్తి జోక్యం చేసుకోకుండా తన పని తాను చేసుకుని మమ అనిపించారు. దీంతో ఎస్వీయూలో ఎవరికి వారే యమునా తీరు అనే విధంగా

మిగతా 5లో..



## ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 181

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** సమాజంలో హింసకు గురవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించ వచ్చుని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోనే పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం ఆవరణలో సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో

మిగతా 2లో..

## కూతురుపై అత్యాచారం చేసిన తండ్రి అరెస్ట్

వివరాలు 2లో

## రూ.30 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడండి

మొదటిపేజీ తరువాయి

ఆక్రమణదారులకు కట్టబెట్టాలని చూస్తే ప్రత్యక్షంగా ఆందోళనలు చేపడతామన్నారు. అందులో నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల పలు మార్లు అర్జీలు ఇచ్చినా ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారులు అండగా నిలబడుతున్నారు తప్ప వారిపై కేసులు పెట్టడం లేదని ఆరోపించారు.

**హైకోర్టులో రెండు కేసులు నడుస్తున్నాయి..?**

చిగురువాడ ఉత్తరపు కండ్రిగ సర్వేనంబరు 382/2లోని 3ఎకరాల ప్రభుత్వ భూమిపై హైకోర్టులో రెండు కేసులు నడుస్తున్నాయని, లోకాయుక్తలో ఒక కేసు పెండింగ్‌లో వున్నప్పటికీ ఆక్రమణ దారులు ఆ భూమిలోకి ప్రవేశించాలని రకరకాల కుట్రలు చేస్తున్నారని, అదే జరిగితే గ్రామస్తులంతా అడ్డుకుంటామని వెల్లడించారు. రెవెన్యూ అధికారులు కోర్టు కేసులను సైతం లెక్క చేయకుండా ముందుకు వెళితే కోర్టు దిక్కరణ కింద దోషులుగా నిలబెడతామన్నారు. కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించకుండా కొంతమంది ప్రయివేటు వ్యక్తులకు నకిలీ పట్టాలతో అమ్మేయాలని చూస్తే వారికి రెవెన్యూ అధికారులు సహకరించడం మంచిది కాదన్నారు. ఫిర్యాదులపై స్పందించిన ప్రభుత్వ అధికారులు ఆ భూమిని తప్పకుండా కాపాడుతామని, ఆక్రమణదారులు అందులోకి వెళ్లకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 181

మొదటిపేజీ తరువాయి

హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చున్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్ న్యాయ సహాయము, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పిడి వెంకటేశ్వరి సి.డి.పి.ఓలు, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ చందూ రాణి సిబ్బంది పాల్గొన్నారు.

## కూతురుపై అత్యాచారం చేసిన తండ్రి అరెస్ట్



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** జనవరి నెల ఒకటవ తేదీ కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ముద్దాయి అయిన తండ్రి పెద్దబ్బను సోమవారం రాయలపేట-పలమనేరు రోడ్ గుత్తివారిపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పెద్దపంజాణి పోలీసులు తెలిపారు. మైనర్ బాలిక నానమ్మ పెద్దపంజాణి పోలీసులకు ఫిర్యాదు చేయగా పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరశురాముడు పెద్ద పంజాణి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 1/2026గా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.సదరు కేసులో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పలమనేరు సబ్-డివిజన్ డి.ఎస్పీ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో రూరల్ ఇన్స్పెక్టర్ పరశురాముడు దర్యాప్తు ప్రారంభించి సోమవారం మధ్యాహ్నం నిందితుడు అయిన మైనర్ బాలిక తండ్రి పెద్దబ్బ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి, ఇతని పై సెక్సువల్ ఆఫెండర్ షీట్ ఓపెన్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# హెల్మెట్ ధారణతోనే ప్రాణ భద్రత

### గాంధీ కూడలిలో ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం



**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రతా నియమాలపై చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధారణతో పాటు ఇతర రోడ్డు భద్రతా నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు పట్టణంలోని గాంధీ కూడలిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మ నారాయణ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మ నారాయణ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తల గాయాల వల్లే ప్రాణ నష్టం జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధారణ చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా కుటుంబ భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశమని అన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించడం, అధిక వేగం తగ్గించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా మారితే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు.హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాన్ని పూర్తిగా నివారించలేకపోయినా, ప్రాణ నష్టం సంభవించే అవకాశాన్ని చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలు పాటించి తమ కుటుంబాల భవిష్యత్తును సురక్షతంగా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రామకుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం



**కుప్పం,మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రామకుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్ లు ప్రారంభించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.నిరుద్యోగ యువత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో శిక్షణ తీసుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా మృత్యుంజయ స్వామి అభిషేకం





**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో శ్రీ మృత్యుంజయ స్వామి వారికి ప్రత్యేకపూజలు, అభిషేకం, హారతులు నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించారు. భక్తులు, పట్టణ పుర ప్రజలు పాల్గొన్నారు.



## చెంబేడులో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు చెత్త రహిత ప్రాంతాలగా రూపురేఖలను మార్చేందుకు గ్రామపంచాయతీ ప్రజలను కూడా పంచాయితీ పరిశుభ్రతలో భాగస్వామ్యం చేసేందుకు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమీలారాణి ఆదేశాల మేరకు మండలంలోని చెంబేడు గ్రామ సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో శాశ్వత పారిశుద్ధ సంస్కృతిని అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రజలు సహకరించాలన్నారు. చెత్త నిర్వాహణపై గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామ పంచాయతీల పాత్ర ఎంతో ప్రాముఖ్యమని తెలియజేశారు. గ్రామస్థాయి నుండి ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య , స్వర్ణముఖి ఆనికట్టు చెంబెడు ప్రెసిడెంట్ మస్తాన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి , వేలు రమణయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్,** కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నాసా ప్రాజెక్ట్‌కు గతంలో శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపికైన విద్యార్థులకు నారాయణ పాఠశాల ఎంజిఎం శ్రీనివాసులు, స్థానిక పీఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లోకేష్ రెడ్డి నాసా కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ, భవిష్యత్తులో అంతరిక్షంలో నివసించే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన పరిస్థితులపై విద్యార్థులు ఇప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, ఆర్.ఐ కిరణ్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, డీన్ కేడర్, నాసా ఇన్‌చార్జ్ పావని, రాజేశ్వరి, ఏ.ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని మరింత పెంపొందించిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.







## 125 రోజుల పనిదినాలను సద్వినియోగం చేసుకోండి

**తడ, మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్( గ్రామీణ) 2025 పథకానిక సంబంధించిన పోస్టర్ స్థానిక ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా తెదేపా అధ్యక్షులు పనబాక లక్ష్మి చేతుల మీదుగా తడ ఎంపీడీవో కార్యాలయం నందు ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాలలో దీర్ఘకాలిక ఆస్తులు కల్పించుటకు, 100 రోజుల నుంచి 125 రోజులకు పని దినాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. పై కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్ నాయక్, ఏపీవో నాగరాజు, మరియు సిబ్బంది, టిడిపి నాయకులు పూడి సెల్వం, టి కే శ్రీనివాసన్, దువ్వూరు శ్యాంసుందర్ రెడ్డి మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీ4 సర్వేను విజయవంతం చేస్తాం



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జూ4 సర్వేలో భాగంగా సోమవారం పాకాల మండలం లింగన పల్లె హరిజనవాడలో ఎంపికైనటువంటి కుటుంబాలను పాకాల సింగల్ విండో చైర్ పర్సన్ క్రిష్టమనేని సావిత్రి ప్రభాకర్, సచివాలయం సిబ్బంది పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పతాంజలి స్థాపన దే సందర్భంగా.... పతంజలి స్థాపన పురస్కరించుకొని సోమవారం, మున్సిపల్ పార్క్ కొత్తపల్లి జడ్పీ హైస్కూల్లో పిల్లలకి యోగా శిక్షణతో పాటు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, పెన్సిల్స్, పెన్నులు ఛ్హాట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా పతాంజలి యోగ జిల్లా ప్రబారి కైలాష్ సింగ్ రాజు పురోహిత్ మాట్లాడుతూ విద్యార్థులు యోగ చేయడం ద్వారా ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో చదువులలో రాణించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ జిల్లా ప్రబారి కృష్ణయ్య, మహిళా పతాంజలి ప్రబారి రాధిక, పుష్పలత, గురూజీ తంగరాజు, ప్రభాకర్ గురూజీ, హరి, చంద్రమౌళి పతాంజలి టీం ఉపాధ్యాయ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మే పల్లి సచివాలయంలో వికసిత్ భారత్ జి రామ్ జి పథ కం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదే శాల మేరకు, ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియో జకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థమస్ సూచనల మేరకు సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో జీడీ నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు, టిడిపి యువ నాయకుడు భాష్యం సతీష్ నాయుడు పాల్గొన్నారు.

## శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం స్వామివారినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి భక్తులు అభిషేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుక న్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనే యస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. అనంతరం అష్ట శివ లింగ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మూలస్థాన ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దవత మూల స్థానం ఎల్లమ్మ ఆలయ హుండీ డ లెక్కింపు సోమవారం నిర్వహించారు. తిరుపతి జిల్లా, చంద్రగిరిలో వేంచేసియున్న శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానము నందు పరకామణి కార్యక్రమం దేవదాయ శాఖ, తనిఖీ అధికారి పి. ఫణి రాజా సాయన అధ్వార్యములో నిర్వహించారు. సదరు పరకామణి నందు రూ.5,82,679లు ఆదాయము వచ్చినది. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాలక మండలి సభ్యులు వెంకటమని, భారతి, యోగానందం, మునికృష్ణమ నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, చంద్రగిరి పోలీస్, సేవ కుటుంబం వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి మమత ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కనికాపురం కృష్ణ సముద్రంనాల్ గోపిశెట్టిపల్లి గ్రామాల సమీప పొలంలో సోమవారం నాటు సారా తయారీ కేంద్రాలపై ఎస్ఐ తేజ స్విని ఆధ్వర్యంలో దాడులు జరిగింది. ఈ దాడుల్లో 200 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు. తయారు చేసిన వ్యక్తులు ఎవరు పట్టుబడలేదని ఇకపై తయారీకి ప్రయత్నిస్తే కటకటాల వెనుకకు పంపడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బాబు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని 12వ డివిజన్లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు సిమెం టు రోడ్లు కాలువలు, అండర్ డ్రైనేజీ పనులను సోమవారం ఆ వార్డు కార్పొరేటర్ ఎమ్మెల్యే బాబు అధికారులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపడుతు న్న అభివృద్ధి నాణ్యతను పాటిస్తూ త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వార్డులో సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. ఇందుకోసం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక కమిషనర్ మౌర్య సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. వారి సహకారంతో డివిజన్లోని సమస్యలను పరిష్కరిస్తా మని, అలాగే డివిజన్లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను కోరారు. లక్ష్మీపురం సర్కిల్లో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి త్వరగా సర్కిల్ ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ ను నియంత్రించేందుకు స్మార్ట్ సిటీ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షురాలు నీలిమ, కార్పొరేషన్ ఏఈ, డిఈ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా ఆదిలక్ష్మి బాధ్యతలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండలానికి నూతన ఎస్సైగా దారం ఆదిలక్ష్మి సోమ వారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన .నాగరాజు చిట్టమూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు.నాయుడుపేట ఎస్సై గా విధులు నిర్వహించిన దారం ఆదిలక్ష్మి పెళ్లకూరు కు బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు. నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఆదిలక్ష్మి మాట్లాడుతూ మండలం లోని ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ప్రజలు ఎక్కడైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.



# అన్న కాంటీన్‌ను పరిశీలించిన టిడిపి నేతలు



**తిరుపతి, మేజర్ న్యూస్ :** నగరంలోని న్యూ బాలాజీ కాలనీ లో ఉన్న అన్న క్యాంటీన్ ను సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్ లు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ కు వచ్చే నిరుపేదలతో క్యాంటీన్లో పని చేసే సిబ్బంది స్నేహపూర్వకంగా మాట్లాడి వారికి నాణ్యమైన భోజనమును వడ్డించాలని సూచించారు. క్యాంటీన్లో పరిశు భ్రతగా ఉంచుకోవాలని, ఐదు రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు లక్షలాదిమంది అన్న క్యాంటీన్లో మూడు పూటలా తిని కడుపు నింపుకుంటున్నారని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటుకు గొప్ప సంకల్పబలంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడం ఆయనకు, యువనేత నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మరింత విస్తరించి అవసరమైన ప్రతి ఒక్కరికి చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అన్న క్యాంటీన్లు సామాజిక బాధ్యతకు ప్రతి కలగా నిలుస్తున్నాయని ప్రజల సంక్షమమే లక్ష్యంగా టిడిపి నిరంతరం పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి జె కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, హేమ, హైమావతి, సతీష్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నిబద్ధత ఆమె నైజం

**– ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా వినయవతి ఎన్నికపై హర్షం**



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యార్థులను సన్మార్గంలో నడి పించి, అంకితభావంతో విద్యార్థుల భవిష్య త్తుకు పునాది వేస్తూ ఆదర్శంగా నిలు స్తోంది ఆమె.అనకువ, వినయం, విధేయ తకు మారుపేరుగా చిట్టమూరు మండలం ఎల్లసిరి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎల్లసిరి వినయవతి ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా ఎన్నిక కావడంపై గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన నాటినుండి పనిచేస్తున్న పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థులు విజయానికి, విద్యా వ్యాప్తిలో వ్యవస్థీకృత మార్గదర్శకురాలిగా మన్ననలందుకుంటు న్నారు. పిల్లల తల్లిదండ్రులను కలిసి చక్కగా బోధిస్తామని, విద్యా నైపు ణ్యాలు పెంచి పాఠశాలను అన్ని విధాల అభివృద్ధిలోకి తీసుకొస్తామని ఒప్పించడంతో ఆమె కృషితో విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 70 మందికి పైగా చేరింది. కోటలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి సం దర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన ఎల్లసిరి వినయవతిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్,రాజకీయ ప్రముఖులు, ఉపాధ్యాయులు పలువురు పూలమాలలు,శాలువాలతోసన్మానించి, సత్క రించడం సముచితమని స్థానికులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**– ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి దినపత్రికలు**



**కుప్పం,మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను పిఎస్ ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సోమవారం ఆవిష్కరణ చేశారు. సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఆయన మాట్లాడు తూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజా నికి, ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రిక లకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడ కుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రజ లందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అన ధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో సూర్యా పత్రిక ఒకటి అని తెలిపారు.సూర్య పత్రిక యజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజ శారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కన్నన్, లక్ష్మీపురం లోకేష్, రాజు కుప్పం నియోజకవర్గ సూర్య పత్రిక ఇంచార్జి, రిపోర్టర్ శివ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో 8న జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈనెల 8వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పలు ఎమ్ఎన్సీ సంస్థల ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరవుతారని, ఆసక్తిగల ఎస్ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఐటీఐ, పలు ఫార్మసీ కోర్సులలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు వర్సిటీలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## దయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండికి 66 వినతులు

**–అత్యధికంగా అనంతపురం సర్కిల్ నుంచి 25**

**–సిఎండి శివశంకర్ లోతేటి**



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విద్యు త్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమ వారం దయల్ యువర్ ఏపిఎస్పి డిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 66 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాల యంలో సోమవారం దయల్ యువర్ ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, కడప,అన్నమయ్య,కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు,విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల మార్పు,లో–ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు,విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. అనంతపురం జిల్లా నుంచి 25, తిరుపతి నుంచి 11,నెల్లూరు నుంచి 2, కర్నూలు నుంచి 2, కడప నుంచి 7, అన్నమయ్య నుంచి 5,నంద్యాల నుంచి 2,చిత్తూరు నుంచి 2, శ్రీసత్యసాయి సర్కిల్ నుంచి 10 వినతులు వున్నాయని వివరించారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే,సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ఐటి) పి.అయూబ్ ఖాన్,డైరెక్టర్ (టెక్నికల్ ఒ హెచ్ఆర్డి). గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఏసి). రామమోహన్ రావు,చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణా దేవి,ఎన్.శోభావాలెంటీన్నా. ఆది శేషయ్య,యం.మురళీ కుమార్, యం.ఉమాపతి,యం.కృష్ణా రెడ్డి, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, చక్రపాణి, సురేంద్రరావు,ప్రసాద్, భాస్కర్రెడ్డి,జగదీష్,శ్రీనివాసులు, రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో జి రామ్ జి గ్రామ సభలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా తీసుకు వచ్చిన సంస్కరణలపై అవగాహన కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన గ్రామసభలు కోలాహలంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం విశేషం. ఈ క్రమంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్ జి రామ్ జిగా పేరు మార్చ డం జరిగిందన్నారు. కార్యక్రమాల్లో వల్లిపేడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాజ, ఉడతావారిపాలెంలో కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, తమ్మినపట్నం పంచాయతీలో కోదండరామ స్వామి దేవస్థానం చైర్మన్ కోట సతీష్ యాదవ్ పంచాయతీ సెక్రటరీ రమణయ్య సర్పంచ్ మని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భత్తాని రామయ్య బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు కొండూరు నాగూర్ బాబు జనసేన నాయకు లు శివాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# చదువే ఆయుధం... గూడూరు ఎమ్మెల్యే పాశం





**వాకాడు, మేజర్‌న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాలకు విద్య ఆయుధమని గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పదోతరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాశం సునీల్ కుమార్ విద్యాసామగ్రిని అందజేశారు. గురుకుల పాఠశాలను, గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. హెూటల్ పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం సిబ్బంది విద్యార్థులు పలికారు. గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే చదువుపట్ల ఆసక్తి పెంపొందించుకొని చదివే లక్ష్యంగా విద్యార్థులు చదవాలన్నారు. గురుకుల పాఠశాల నుంచి కలెక్టర్లుగా, పోలీస్ ఉన్నతాధికారులుగా, వివిధ శాఖల్లో అధికారులుగా చూడాలన్నదే డాక్టర్ అంబేద్కర్ ఆశయమని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు అనేక క్రీడా రంగాల్లో కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గురుకుల పాఠశాల ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు ఎమ్మెల్యే పాఠశాల సిబ్బంది, నాయకులు, నివాళులర్పించారు.

# నూతన పాసుపుస్తకాలు పంపిణీ

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని సచివాలయం ఆవరణంలో సోమవారం ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన కొత్త భూమిపాసు పుస్తకముల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బి యం కిషోర్ గౌడు మాట్లాడుతూ గత సా ర్వత్రిక ఎన్నికలకు మునుపు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటప్రకారం కూటమి ప్రభుత్వం అధికారం లోనికి రాగానే, మీ భూమి పాసుపుస్తకములకు సంబంధించి ఏ నాయకుడి ఫోటో లేకుండా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించి పంచుతానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని తెలిపారు. అదేవిదంగా గతప్రభుత్వంలో చేసిన సర్వే లో జరిగిన తప్పులు సరిదిద్ది ప్రతి ఒక్కరికి రాజ ముద్రతో ముద్రించిన పుస్తకాలు అందిస్తామని తెలిపారు. సర్వాధికారాలు తహసీల్దార్‌కి ఇవ్వడం వలన ఇంకమీదట జిల్లాకేంద్రముసకు ఎవరు వెళ్లకుండా ఇక్కడే ఓపికతో ఏమైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని తెలిపారు. మొదట విడతగా రీ -సర్వే జరిగినటువంటి గౌనితిమ్మేపల్లి, కడపనత్తం, పాతూరునత్తం, బైరెడ్డిపల్లి, ధొంతిరాల, నల్లగుట్టపల్లి పంచాయతీలకు చెందిన రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రసన్న కుమార్, బైరెడ్డి పల్లి వీరోట రాజేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నా గెలుపు, నా ధైర్యం, నా బలం నా పేద ప్రజలే

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** నా గెలుపు కోసం కష్టపడింది నా పేద ప్రజలుపేద ప్రజలు వారే నా బలం, నా ధైర్యం పార్టీలకు అతీతంగా పేదవాళ్లకి న్యాయంచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ముందుగా వెలుగు సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యుడు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ రూపకర్త మంత్రి నారా లోకేష్ అన్నారు. మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పేదప్రజలకు అధికారులు న్యాయం చేయాలన్నారు. ప్రజాదర్బార్లో వచ్చిన అర్జీలకు తక్షణమే అధికారులు స్పందించాలన్నారు. మండలంలోని ఆయా పంచాయతీలో ఉన్ననాయకులు ఇంటి వద్ద ఉండకుండా ప్రజల కోసం అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యాలయంలో పని చేయించాల్సిన బాధ్యత నాయకుల మీద ఉందన్నారు. పేదోల పనులు సకాలంలో అధికారులు చేయకపోతే తాను అధికారులను ఏంచేయాలో నాకు బాగా తెలుసు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేశారని సగర్వంతో మీ ముందు చెప్పుకుంటున్నామన్నారు. పేదోలకి రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మండలంలోని పక్కా గృహల ఇంటి నిర్మాణం చేసుకున్న లబ్దిదారులు గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అన్లైన్లో పడి ఆగిపోయిన గృహలకు త్వరలో బిల్లులు పడతాయని ఎమ్మెల్యే లబ్దిదారులకు శుభవార్త తెలిపారు. మండలంలోని అభివృద్ధి జరిగిందంటే టిడిపి పార్టీ హయాంలోనే జరుగుతున్నాయని వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. దుగ్గరాజ పట్నం గ్రామంలోని నౌక మరమత్తుల కేంద్రం సుమారు 4వేల కోట్ల రూపాయలతో మంజూరైందని ఇండియాలో టాప్ ఫైవ్‌లో ఒకటిగా నిలిచింద న్నారు. వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ చైర్పర్సన్ ప్రమీల, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లి ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు లక్ష్మ ప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, ఎంఈఓ లు ఆనంద్ బాబు, నసీం అలీ, పి ఆర్ ఏ ఈ కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ సుమాంజలి, ఎండిఓ రెడ్డి నాయక్, విద్యుత్ ఏఈ విజయలక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారి రోహిత్ జేమ్స్, టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, హరీష్ నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రమీల, ప్రధాన కార్యదర్శి దోనకాయల కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసరెడ్డి, అన్నమేటి చంద్రయ్య, కోట శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, ఎంబేటీ పోలయ్య, బిజెపి నాయకుడు ఆగస్తి మణి, తదితరులు పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యాలయం ఆవరణ వద్ద మెడికల్ క్యాంపు జరిగింది.



# 9న ఏడు ద్విచక్ర వాహనాలు, మూడు కార్లు వేలం



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కర్ణాటక మద్యం తరలిస్తూ గతంలో పట్టుబడిన 7ద్విచక్ర వాహనాలు 3కార్లను జనవరి 9న రూరల్ సర్కిల్ ఆఫీస్ గంగవరంలో వేలం నిర్వహించబడునని బైరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియ తెలిపారు వేలంలో పాల్గొన దలచినవారు జనవరి 9న ఉదయం 10 గంటలకి హాజరుకావాలని కోరారు.

# ఘనంగా అట్లాంటిస్ స్కూల్ వార్షికోత్సవం

## విద్యతో పాటు పిల్లలలో క్రీడలపై ఆసక్తి కలగాలి: చైర్మన్ వాసు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని అట్లాంటిస్ స్కూల్ 3వవార్షికోత్సవ వేడుకలు మహతి ఆడిటోరియంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడారు. విద్యతోపాటు పిల్లలకు క్రీడలపై మరింత ఆసక్తి పెంచుకుని క్రీడల్లో రాణించాలన్నారు. ఇందు కోసం పాఠశాలలో విద్యార్థులకు క్రీడల కోసం ప్రత్యేకంగా సమయా న్ని కేటాయిస్తున్నామన్నారు. క్రీడల్లో కీలకంగా వ్యవహరిస్తూ విద్యార్థు లను క్రీడాకారులుగా తయారు చేస్తున్న విద్యా సంస్థ అట్లాంటిస్ అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో శ్రీవెంకటే శ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ యాజమాన్యం 3దశాబ్దాలుగా తిరుపతి యువతను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. వార్షికోత్సవ వేదిక పిల్లల సృజనాత్మకతకు, నాయకత్వ లక్షణాలకు టీమ్ వర్క్‌కి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే ఈ వేడుక మరింత ప్రత్యేకంగా మారుతోందన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో వేంకటాచలపతి భరతనాట్యం, ఒకే భారతదేశం, కాలవర్ణపటం, చెడుపై మంచి, తండ్రిప్రేమ, భారత్ కీ గాథ వంటి నృత్య నాట్య ప్రదర్శనలు ప్రదర్శించి కనువిందు చేశారు. అనంతరం 2025 పదో తరగతి పరీక్షలు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్‌తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రజ్ఞశ్రీ, ఇన్చార్జులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సాంబశివారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రైతును రాజు చేస్తాం.. అదే కూటమి పాలన లక్ష్యం.. ప్రభుత్వ విప్

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూమి హక్కులను కాపాడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. భూస్వామ్య హక్కులకు మరింత భద్రత కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో కీలకనిర్ణయం తీసుకొని రాజముద్రతో పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వారు మాట్లాడుతూ నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజ ముద్రతో పాటు క్యూఆర్ కోడ్ మాత్రమే ఉంచడం ద్వారా ఎలాంటి రాజకీయ చిహ్నాలు లేకుండా రూపొందించామన్నారు. వైసీపీ హయాం లో జగనమోహనరెడ్డి పబ్లిసిటీ కోసం పాసుపుస్తాకాలు సర్వే రాళ్లు ఇలా ఎక్కడ పడితే అక్కడ ప్రజాధనాన్ని వృథచేశారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. సోమవారం కుప్పం మండలపరిధిలోని కృష్ణదాసనపల్లి గ్రామంలో రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాలను రైతులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డుమెంబర్ వైద్యం శాంతారాం, కుప్పం తహసీల్దార్ చిట్టి బాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, నాయకులు మహేంద్ర, సుబ్బు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు బాలాజీ పాల్గొన్నారు.



> గత ప్రభుత్వం రైతుల భూములపై వారి హక్కులనే కాలరాసే విధంగా ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ తీసుకొచ్చింది. రైతుని కౌలుదారుడిగా మార్చే కుట్రను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి కేబినెట్‌లోనే రద్దు చేసిందని కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు.

**జగన్ బొమ్మల పాలనకు చెక్.. రాజముద్ర పాలనకు శ్రీకారం:** గత ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫోటోలతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఎలాంటి భద్రతా హక్కులు ఇవ్వలేదని ఆరోపించారు. "జగన్ బొమ్మలతో దొంగ నోటుల్లాంటి పాస్ పుస్తకాలు పంపిణీ చేసి రైతులను మోసం చేశారు. ఇప్పుడు వాటి స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన భద్రతా పాస్ పుస్తకాలు ఇస్తున్నాం" అని కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు.

**2026 లక్ష్యం.. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షళన...** 2026 డిసెంబర్ నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షళన చేసి రైతులకు అండగా నిలిచేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతానికి ప్రతీకగా నిలవడంతో పాటు, గత ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై రాజకీయంగా గట్టి సంకేతంగా మారిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# స్నాతకోత్సవానికి పట్టుభద్రుల పడిగాపులు

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం ఇన్చార్జి విసిగా సీనియర్ ఆచార్యులైన అప్పారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించిం. అయితే ఆయన కూడా పరిపాలనలో ఏమాత్రం పూర్తి జోక్యం చేసుకోకుండా తన పని తాను చేసుకుని మామ అనిపించారు. దీంతో ఎస్వీయూలో ఎవరికి వారే యమునా తీరు అనే విధంగా పాలన కొనసాగిం. 2 సంవత్సరాలుగా ఎస్వీయూలో పాలన అస్తవ్యస్తంగా తయారయిందని విద్యార్థులు పరిశోధకులు మేధావులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. 2020, 21, 22 కాలంలో డిగ్రీ పూర్తి చేసి పట్టుబద్రులై పిజి పూర్తి అయిన కూడా స్నాతకోత్సవం జరపకపోవడంతో ఇప్పట్లో పట్టాలు వచ్చే పరిస్థితి లేదని విద్యార్థి సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన వర్సిటీ ఇన్చార్జి పాలనలో స్నాతకోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇదే అదునుగా వర్సిటీలోని కొంతమంది వ్యక్తులు, సిబ్బంది స్నాతకోత్సవ డిగ్రీలను ఐదువేల నుంచి 50వేల వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆ నోటా ఈ నోట కోడైకొస్తున్నాయి. విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు కూడా సిలబస్ పూర్తికాకుండానే నిర్వహించడం, కొన్ని పరీక్షల్లో క్యూస్షన్ పేపర్లు తారుమారు కావడం, హాల్ టిక్కెట్స్ లలో పేర్లు, ఫొటోలు తారుమారు కావడం, పరీక్షల మూల్యాంకనంలో కూడా తప్పులు దొరలడం వంటివి అనేకం చోటుచేసుకున్నాయి. ఎస్వీయూ పరిధిలో రాయలసీమ జిల్లాలే కాకుండా ఇటీవల కాలంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు చాలామంది విద్యార్థులు డిగ్రీలు చేశారు. సుదూర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి విద్యార్థులు కాన్వకేషన్ డిగ్రీని తీసుకోవాలంటే రోజులు కాదు, నెలలు కాదు, సంవత్సరాలు కూడా పడుతుం. అలా కాకుండా సర్టిఫైట్ ఒక రోజులోనే విద్యార్థులకు అందాలంటే 5000 నుంచి రూ. 50 వేల వరకు మధ్యవర్తులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు విద్యార్థి సంఘాల నేతలు వర్సిటీ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన తగిన చర్యలు తీసుకోలేదని విద్యార్థిసంఘాల నేతలు మండిపడుతున్నారు. వర్సిటీలో పరీక్షల కేంద్రాన్ని పరీక్షల విభాగాన్ని సంస్కరిస్తామని ఆన్లైన్ పద్ధతిలో తీసుకువస్తామని వర్సిటీ ఉన్నతాధికారులు చెబుతున్న ఆదిశగా ఉపక్రమించకపోవడం దారుణం. అంతేకాకుండా ఉద్యోగుల బలీలో భాగంగా తమకు అనుకూలమైన వారిని పరిపాలన భవనంలోకి మార్చుతూ అనుకూలం లేని వారిని ఇతర విభాగాలకు బలీ చేస్తూ పారదర్శకతకు పాతర వేశారు. పరిపాలనలో అన్ని విభాగాలను సమూలంగా ప్రక్షళన చేసి, ఏళ్ల తరబడి అక్కడే పని చేస్తూ అనేకమం పారదర్శకతకు పాతర వేశారని, వారిని తక్షణమే ఇతర విభాగాలకు బలీలు చేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని వివిధ విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఈ స్నాతకోత్సవ డిగ్రీ కోసం వచ్చే విద్యార్థులకు వెంటనే రెండు రోజుల్లో ఇన్అడ్వాన్స్ సర్టిఫైట్లు విద్యార్థులకు అందేలా ఎటువంటి అవినీతి, మధ్య దళారి చేతుల వ్యవహారం లేకుండా చూడాలని విద్యార్థి సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే ఇప్పటికే రెండన్నర సంవత్సరాలకుపైగా స్నాతకోత్సవ డిగ్రీ కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇంచార్జి పాలనలో వర్సిటీలో ఎన్నో దొంగతనాలు, దోపిడీలు, విద్యార్థి వ్యతిరేక కార్యక్రమాలు బయట వ్యక్తులు చేస్తున్న వర్సిటీలో తగిన భద్రతాసిబ్బంది లేకపోవడం పరిపాలనలో ముఖ్యంగా అకాడమిక్ అంశాలలో కావచ్చు బోధన, పరిశోధన రంగాల్లో కూడా వర్సిటీ 20 సంవత్సరాలు వెనుకకు పడిపోయిందని వర్సిటీ మేధావులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు మేల్కొని వెంటనే వర్సిటీ పరిపాలనలో లోటుపాట్లు తెలుసుకొని నూతన విసి ప్రొఫెసర్ నరసింగరావు వర్సిటీని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలో ఉన్న స్థాయిలో నిపేందుకు ప్రభుత్వం కృషి చేయాలని మేధావులు, పరిశోధకులు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. వర్సిటీ నూతన విసి ఇప్పటికైనా స్పందించి వెంటనే చేపట్టి డిగ్రీ పట్టాలు విద్యార్థులకు అందేలా చొరవ తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం జనవరిలో స్నాతకోత్సవ డిగ్రీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారా లేదా అని చర్చించుకుంటున్నారు. గత ఐదు సంవత్సరాలకుపైగా వర్సిటీకి రాష్ట్ర గవర్నర్ స్నాతకోత్సవానికి వచ్చిన దాఖలాలు లేవు. మరి నూతన విసిగా బాధ్యతలు చేపట్టిన టాటా నర్సింగరావు తనదైన శైలిలో వర్సిటీ అభివృద్ధి ఉద్యోగుల విద్యార్థుల పరిష్కరిస్తారని ఆశిస్తున్నారు.

**ఉత్తీర్ణులైన విద్యార్థుల ఆవేదన...** డిగ్రీ, పీజీలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్కు అర్హులైన విద్యార్థులు సైతం కాన్వొకేషన్ నిర్వహించకపోవడంతో ఆ హొదాకు దూర మయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యారంగం కుదేలవుతోందని ఆరోపిస్తున్నారు. ఉద్యోగం, ఉన్నత చదువుల కోసం కాన్వొకేషన్ సర్టిఫిట్ అవసరమని, దీనికోసం రూ. 3వేలు చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. అది కూడా దరఖాస్తు చేసుకున్న నెలకు కానీ ఇవ్వడం లేదని మండిపడు తున్నారు. నూతన వీసీ నర్సింగరావు తక్షణం చొరవ తీసుకుని కాన్వొకేషన్ డే నిర్వహించాలని కోరుతున్నారు.

## సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**వాకాడు, మేజర్న్యూస్:** మండలంలోని నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సుమారు 8 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. నెల్లిపూడి గ్రామంలోని నిర్మించునున్న సిసి రోడ్డు వివరాలను సంబంధించిన ఇంజనీర్ ద్వారా ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు, టీడీపీ నాయకులు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, దువ్వూరు మధు రెడ్డిల అనుచరుడు ఏంబేటి పోలయ్య ఆధ్వర్యంలో గ్రామ నాయకులతో కొంతసేపు అభివృద్ధి సంక్షమా కార్యక్రమాలపై ఎమ్మెల్యే చర్చించారు, నెల్లిపూడి గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి బాణ సంచాలతో మారుమోగించారు. ఎమ్మెల్యే పాశం సునీల్కుమార్కు నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సత్కారంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ఏఎంసి చైర్పర్సన్ ప్రమీల, పంచాయతీరాజ్ ఇంజనీర్ కిరణ్,ఎంబేటీ. పోలయ్య, జానకిరామ్ రెడ్డి, నజీర్ బాషా, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు. హరీష్





నాయుడు, ఎంపాల మహేష్, ఏం బేటి రమేష్, నెల్లిపూడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరికుమార్కు జన్మదిన శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** అనంత లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిరి కుమార్ కు సోమవారం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా భారతీయ దళిత విద్యార్థి సేన అధ్యక్షుడు యుగంధర్ మాదిగ, రాష్ట్ర సెక్రటరీ జేడీ ప్రసాద్, ఏపీ మాల విద్యార్థి సంఘం సుకుమార్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులను న్యాయవాదులుగా న్యాయమూర్తులుగా తీర్చిద్దిన ఘనత ఆయన సొంతమన్నారు. విద్యాప్రదాతగా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షంచారు.



## కోట తాత్కాలిక ఎంపీపీగా వేమారెడ్డి సౌజన్య రెడ్డి



**కోట, మేజర్న్యూస్:** కోట మండల తాత్కాలిక ఎంపీపీగా గూడలి బిట్టు 1ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేమారెడ్డి సౌజన్యరెడ్డిని తాత్కాలికఎంపీపీగా నియమిస్తూ నెల్లూరు కలెక్టర్ సుభాన్షుశుక్ల ఆదేశాలు జారీ చేశారు. కోట మండలం ఊనుగుంటపాలెంకు చెందిన దాసరి అంజమ్మ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తూ డిసెంబర్ నెల 16వ ఆకస్మికంగా మరణించారు. ఈ క్రమంలో తాత్కాలిక ఎంపీపీగా వేమారెడ్డి సౌజన్యరెడ్డి పని చేయనున్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలకు రూ.లక్ష వితరణ

**గూడూరు, మేజర్న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే విధంగా యరామకళ రఘురామిరెడ్డి రూ.లక్ష విరాళంగా అందచేశారు. సోమవారం మద్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ మాజీ డైరెక్టర్ యరామకళా రఘురామి రెడ్డి తన సోదరి దివంగత బుస్సారెడ్డి కుంతలమ్మ, లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్స్కూల్ చైర్మన్ బావమరిది బుస్సారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి జ్ఞాపకార్థం ఈ మొత్తం ట్రస్ట్ ద్వారా అందచేశారు. గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వవిద్యార్థి యరామకళా రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఈస్కాలర్షిప్ ప్రతిభ ఉన్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడం, వారి విద్యా కార్యకలాపాల్లో రాణించడానికి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, వై రఘురామిరెడ్డి సమక్షంలో గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్కు స్కాలర్షిప్ చెక్కును అధికారికంగా అందజేశారు. గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు వీరి సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యను ప్రోత్సహించడం పట్ల దాత యొక్క నిబద్ధతను ప్రశంసించారు.



## 108 అంబులెన్స్ల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు : ఎమ్మెల్యే

**తిరుపతి, మేజర్న్యూస్:** పబ్లిసిటీ పిచ్చితో ప్రజల ప్రాణాలు కాపాడుతున్న 108 అంబులెన్సులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసత్య ఆరోపణలు చేస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. ఎన్డీఏ కూటమి ఏడాదిన్నర పాలనలో 108, 104 అంబులెన్స్ లను ప్రక్షాళన చేసి పాతవాటి స్థానంలో కొత్తవి సమకూర్చిందని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం రుయా ఆస్పత్రి అత్యవసర విభాగాన్ని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్తో కలిసి పరిశీలించారు. వైద్యం సక్రమంగా అందుతున్నదా, అంబులెన్స్లు సమయానికి వస్తున్నాయా అంటూ రోగులను ఎమ్మెల్యే అడగగా సక్రమంగా వైద్యం సమయానికి అంబులెన్స్లు వస్తున్నాయని చెప్పారు. అనంతరం అంబులెన్స్ల కండీషన్ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్లు పరిశీలించారు. తిరుపతి జిల్లాలో 41అంబులెన్స్లు, తిరుపతి నియోజకవర్గంలో ఎనిమిది అంబులెన్స్లు పూర్తి కండీషన్తో తిరుగుతున్నాయని 108 జిల్లా కోర్డినేటర్ సురేష్ తెలిపారు. అలాగే 104 అంబులెన్స్లు కూడా పూర్తి కండీషన్తో ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు 104 జిల్లా కో ఆర్డినేటర్ రాజేష్ వివరించారు. అంబులెన్స్లు పూర్తి కండీషన్తో రోగుల సేవలో పని చేస్తున్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 108, 104 అంబులెన్స్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అనుభవం లేని అరవిందో సంస్థకు 108,104 నిర్వహణ కట్టబెట్టి వాటిని షెడ్లకే పరిమితం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు ఏడాదిన్నర పాలనలోనే 190 ఆధునిక అంబులెన్స్లుకొని ప్రక్షాళన చేశారని ఆయన చెప్పారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో అంబులెన్స్లను సక్రమంగా నడపలేకపోవడంతో పాటు సిబ్బందికి జీతాలు సైతం ఇవ్వలేదని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సక్రమంగా 108, 104 అంబులెన్స్లను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తుంటే నిత్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైద్యరంగాన్ని బలోపేతం చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. వైఎస్సార్కాంగ్రెస్ పార్టీని 151 నుంచి 11 స్థానాలకు ప్రజలు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకులకు జ్ఞానోదయం కలగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, హెచ్డిఎస్ సభ్యులు భువనపల్లి మునస్వామి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగార్, గంగమ్మ గుడి పాలకమండలి సభ్యులు మధులత, హరి శంకర్, చందు, లచ్చీ రాయల్, దిలీప్, ఉదయ్, శిరీషా, శ్రావణ్, ఆముదాల వెంకటేష్, భరత్, లక్ష్మీ పాల్గొన్నారు.



## సిరికుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అనంత లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిరి కుమార్ కు సోమవారం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా భారతీయ దళిత విద్యార్థి సేన అధ్యక్షుడు యుగంధర్ మాదిగ, రాష్ట్ర సెక్రటరీ జేడీ ప్రసాద్, ఏపీ మాల విద్యార్థి సంఘం సుకుమార్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులను న్యాయవాదులుగా న్యాయమూర్తులుగా తీర్చిద్దిన ఘనత ఆయన సొంతమన్నారు. విద్యాప్రదాతగా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్‌ను సోమవారం ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో సూర్య దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుక వినిపిస్తోందని, సూర్య దినపత్రిక విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తోందన్నారు.నిష్పక్షపాతంగా వాస్తవిక విషయాలను అందించే ప్రజల మన్నలను పొందిన పత్రిక సూర్య అని అన్నారు.సూర్య పత్రిక యాజమాన్య, పాత్రికేయ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.సూర్యలో వచ్చే స్టోరీలు, ఆర్టికల్స్,డిజైన్లు చాలా చక్కగా ఉంటాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి బొగిడి వెంకటేష్, సీనియర్ నాయకులు గోపనపల్లి ఎ.వి.రవి, మురుగేష్, కుప్పం సూర్య పేపర్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జి శివ తదితరులు పాల్గొన్నారు.

## 121 పెద్దూరు గ్రామంలో ఎంపీడీఓ పర్యటన



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ 121 పెద్దూరు గ్రామంలో పర్యటించి గ్రామంలో ఏర్పాటు చేసిన వీధి దీపాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రమును తనిఖీ చేసి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషక ఆహారాల గురించి లబ్ధిదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం 121 పెద్దూరు గ్రామ సచివాలయములో జరుగుతున్న వికసిత్ భారత్ జి రాం జి గ్రామ సభలో పాల్గొని కార్యక్రమ అమలు,పని దినాలు పెంపు గురించి నిరుద్యోగ భృతి గురించి గ్రామసభలో ఎంపీడీవో తెలిపారు. ఇ సైకిల్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ కూడా ఇ సైకిల్ కొనుగోలు చేసి కాలుష్య రహిత సమాజమునకు సహకరించాలని ఎంపీడీవో కోరారు. పంచాయతీ కార్యదర్శి యూనిట్ ఇంచార్జ్ బి ఆర్ లోకేష్ బి ఆర్ లోకేష్ సుధాకర్ నాగరాజు రామకృష్ణ దతితరులు పాల్గొన్నారు.

## పీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పూలే టీచర్స్ ఫెడరేషన్ (పీటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ ను డీఈఓ కేవీఎన్ కుమార్ ఆవిష్కరించారు. కలెక్టరేట్లోని డీఈఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి పీటీఎఫ్ నాయకులు కిషోర్, మల్లీశ్వర్, కన్నయ్య, శంకరయ్య, రామ్మోహన్, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ పీటీఎఫ్ నాయకులను అభినందిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేయాలని సూచించారు.

## రావిళ్ళ మునిరాజ నాయుడుకు పలువురు పరామర్శ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు మాతృమూర్తి రావిళ్ళ కాంతమ్మ సోమవారం స్వర్గస్తులయ్యారు. వారి భౌతిక కాయానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కు 100 నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలి



నాయుడుపేట, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా పథకం అమలు కు కేంద్ర ప్రభుత్వమే నూరు శాతం నిధులు కేటాయించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. సోమవారం నాయుడుపేట మండలంలోని పూడేరు సచివాలయం వద్ద జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడారు. 125 రోజులు పని కల్పించేలా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ పథకానికి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ శాంతమ్మ,ఉప సర్పంచ్ కిరణ్ కుమార్,కార్యదర్శి శేఖర్,పిఎసిఎస్ డైరెక్టర్ పరంధామయ్య పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నతాధికారులను కలసిన ఎమ్మెల్యే



**గూడూరు, మేజర్‌న్యూస్:** జిల్లా ఉన్నతాధికారులను కలసిన ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ సత్కరించారు. సోమవారం సాయంత్రం జిల్లా అధ్యక్షులు బీదా రవిచంద్రతో కలసి కలెక్టర్ హిమాన్షు శుక్లని కార్యాలయం నందు కలసి సత్కరించారు. అదే విధంగా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లని కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం గెజిట్ ఇచ్చిన తర్వాత జిల్లా ఉన్నతాధికారులను కలసి నియోజకవర్గంలో పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామ కృష్ణ కూడ కలుసుకున్నారు.

# ఖేల్‌రత్న ఎంపిక ప్రక్రియలో ఆర్చర్ జ్యోతి సురేఖకు అన్యాయం

**- కేంద్రానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖ**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ‘మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న’ ఎంపిక ప్రక్రియను తక్షణమే పునఃసమీక్షించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (పాలసీ) డా. శోభిత్ జైన్‌కి ఆయన లేఖ రాశారు. ప్రపంచ స్థాయి కాంపౌండ్ ఆర్చర్‌గా భారత్‌కు విశేష ఖ్యాతిని ఆర్జించిపెట్టిన జ్యోతి సురేఖ వెన్నంను వరుసగా ఖేల్‌రత్న సిఫారసుల నుండి తప్పించడంపై ఎంపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీ లేఖలోని ముఖ్యాంశాలు అద్వితీయ ప్రస్థానం గత పదేళ్లకు పైగా అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జ్యోతి సురేఖ, ఇప్పటివరకు 90కి పైగా అంతర్జాతీయ పతకాలను సాధించారు. వరల్డ్ కప్‌లు, వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో నిలకడైన ప్రదర్శనతో ప్రపంచ అగ్రశ్రేణి ఆర్చర్లలో ఒకరిగా నిలిచారని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. నిలకడైన ప్రతిభ2011 నుండి 2025 వరకు వరుసగా 8 ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించడం ఆమె క్రీడా ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. పారదర్శకతపై సందేహాలుఇప్పటికే అర్జున అవార్డు గ్రహీత అయిన ఇంతటి ఘనత గల క్రీడాకారిణిని ఖేల్‌రత్న రేసులో పరిగణనలోకి తీసుకోకపోవడం ఎంపిక ప్రక్రియలోని పారదర్శకత, నిష్పక్షపాతతపై సందేహాలను లేవనెత్తుతోందన్నారు. క్రీడాకారులకు నిరుత్సాహం ఇలాంటి నిర్ణయాలు మహిళా క్రీడాకారులకు ఆర్చరీ వంటి ప్రధానేతర క్రీడలకు నిరుత్సాహాన్ని కలిగిస్తాయని, యువ క్రీడాకారుల్లో నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదముందని, జాతీయ స్థాయి అవార్డులు కేవలం గౌరవ సూచకాలు మాత్రమే కాకుండా, ప్రతిభకు పట్టం కట్టేలా ఉండాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. ఖేల్‌రత్న ఎంపిక విధానాన్ని సమీక్షించి, దీర్ఘకాలిక ప్రతిభ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనకు తగిన న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బంగారం కోసం మామను చంపిన అల్లుడు

**- గుట్టు చప్పుడు కాకుండా అంత్యక్రియల యత్నం**
**- పోలీసులకు ఫిర్యాదు చేసిన కోడలు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తాటిమాకులపాలెం నందు గత మూడు రోజుల మునుపు అల్లుడు చేతిలో మామ హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిఐ సుబ్బరాయుడు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం మునుపు శంకరప్ప భార్య మృతి చెందిందని మరణించిన తర్వాత ఆమెకు సంబంధించిన బంగారం మొత్తం కూతురుకు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు సంవత్సరీకం జరుపుకోవడానికి ఆ బంగారం తిరిగి ఇవ్వమని శంకరప్ప కూతుర్ని అడుగగా అల్లుడిని అడగమని చెప్పిందని శంకరప్ప అల్లుని అడుగగా ఇద్దరి మధ్య గొడవ జరిగిందని ఆ గొడవ లో అల్లుడైన వీర మోహన్ రెడ్డి(42) తన మామ అయిన శంకరప్ప (60) లను రాయితో వేయడంతో అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయి మరణించాడని, ఈ విషయాన్ని దాచిపెట్టి దహన సమస్తరణలు చేయడానికి ప్రయత్నిస్తుండగా శంకరప్ప కుమారుని భార్య రమ్య అనుమానాస్పద స్థితిలో తన మామ మృతి చెందాడని పోలీసులకు ఫిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసి ఈ కేసు దర్యాప్తులో భాగంగా వీర మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు.

## రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పాసుపుస్తకాలు తీసుకోవాలి



**తడ, మేజర్‌న్యూస్:** మండలములోని వెలగలవాగు, తోపుకండ్రిగ, పల్లిపాలెం, గొల్లలమొలువు, తడకండ్రిగ, బివి పాలెం గ్రామాలలో రీ సర్వే పూర్తి అయ్యిందని, రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో ఏపీ ప్రభుత్వం కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయవలసినదిగా ఆదేశాలు జారీ అయ్యాయని, ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీ వరకు సంబందిత గ్రామ రెవెన్యూ అధికా రులు సదరు గ్రామాలలో భూమి కలిగిన రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకములు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందని, కావున సదరు గ్రామాలలో గల రైతులు పాత పట్టాదారు పాసుపుస్తకములు తిరిగి సంబందిత గ్రామ రెవెన్యూ అధికారికి ఇచ్చి కొత్త పట్టాదారు పాసుపుస్తకములు తీసుకోవలసినదిగా తడ తహసిల్దార్ శరత్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు .

## లక్ష్మ కాంతమ్మ సేవలు మరువలేనివి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని జక్కిదొన అంగన్వాడి కేంద్రం టీచర్ లక్ష్మకాంతమ్మ సేవలు మరువలేనివి అని సిడిపిఓలు శోభారాణి, పద్మ సునంద అన్నారు. ఇటీవల జక్కిదన అంగనవాడి కేంద్రం టీచర్ లక్ష్మకాంతమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని సోమవారం వెదురుకుప్పం శ్రీ శక్తి భవనంలో లక్ష్మకాంతమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. లక్ష్మకాంతమ్మ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సూపర్వైజర్లు శకుంతల, హరిత, అంగన్వాడి సిబ్బంది, నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) శాంతిపురం మండల శాఖ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ సెల్వ పాండియన్, చంద్రమ్మచే స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీజూ సెల్వ పాండియన్ మాటాడుతూ మండల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీపీఎస్ కొత్తపేట లో విద్యార్థులకు నూతన దుస్తులు అందించినందుకు ఆ పాఠశాలలో పని చేస్తున్న హెచ్ఎం రాంబాబు, ఉపాధ్యాయులు ప్రభాకర్, సుబ్బమ్మలను ఎస్ టి యు సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు శాంతిపురం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పి. ఉమాపతి, వీరభద్ర, ఎస్టియు డివిజన్ కన్వీనర్ వీ .రాధాకృష్ణ, ఆర్థిక కార్యదర్శి చీ. చంద్ర శేఖర్ నాయుడు, ఎస్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ రవి, ఎస్టియు సీనియర్ నాయకులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, ఆనందప్ప, గోవిందప్ప ఎస్టియు మహిళా అధ్యక్షురాలు భార్గవజ మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట రైల్వే ఇనిస్టూట్‌లో మై భారత్ చిత్తూర్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేషం పాల్గొని పోటీలను ప్రారంభించారు.నిర్వహించిన ఈ పోటీలలో మొత్తం ఎనిమిది టీములు పాల్గొనగా ఫైనల్‌లో ఇండియన్ రైల్వే ఇన్స్టిట్యూట్ టీం, యంగ్ బ్రదర్స్ టీం తలపడగా హెూరాహోరీగా జరిగిన మ్యాచ్లో ఇండియన్ రైల్వే ఇన్స్టిట్యూట్ టీం ఉత్తమ ప్రదర్శన చేసి మ్యాచ్ ను కైవసం చేసుకున్నారు. విన్నర్స్, రన్నర్స్ టీంలకు సర్పంచ్ నగేషం, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ ఎనిమిది టీముల సభ్యులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వాలీబాల్ ఆడారన్నారు. ఈ కార్యక్ర మంలో కుమార్, ఉషకుమార్, రాజేందర్, జయరాజు, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థినికి నగదు బహుమతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని పై బాటు రోడ్డులో ఉన్న నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని నవనిత జాతీయ క్రీడ హాకీ పోటీలకు ఎంపిక కావడంతో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మమ్మత్, లయన్స్ క్లబ్ ఇంచార్జ్ మహేష్ల ఆధ్వర్యంలో 30 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో డీఈఎం కొండలరావు, ఏజీఎం ఫణి కుమార్, ఆర్ ఐ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, స్పోర్ట్స్ ఆర్ ఒ డి విగ్నేష్, కోఆర్డినేటర్ మునిరెడ్డి , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మురళి, విజయ్లు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజీ ఏటీఎం బాలకృష్ణ, ఏడి ప్రదీప్, విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించం..

**- టీడీపీ మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పులివర్తి నానిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబో మని టిడిపి మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నా రు. సోమవారం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 27 7 2024లో ఎమ్మెల్యే 21 లక్షల రూపాయల ఆరు ఆర్వో ప్లాంటును మంజూరు చేయించి నిర్మాణాలు చేశారు అన్నారు 31 7 2024 లో కూడా నిధులతో రాయలచెరువు కట్టపై చాపల మార్కెట్, బస్టాండ్ మంజూరు చేయించి నిర్మించారు ఎక్కడలేని విధంగా మండలంలో సిసి రోడ్లు నిర్మాణం రాయలచెరువు కట్టపై నుంచి అనుపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం మహి ళలకు రుణాలు రైతులకు సబ్సిడీ పనిముట్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ చౌదరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి లీలా కృష్ణ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడాన్ని వైకాపా శాంతియుత నిరసన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టరేట్ ఎదుట రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని



నిలిపివేయడాన్ని నిరసిస్తూ,శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ భూమన అభినయ్ రెడ్డి తోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులని కార్యకర్తలని తిరుచా నూరు పోలీసులు అరెస్టు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హుటాహు టిన తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, శాంతియుత ప్రజాస్వామ్య నిరసనపై పోలీసుల అణచివేత చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కుల కోసం పోరాడే నాయకులను అక్ర మంగా అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొంటూ, వెంటనే అభినయ్ రెడ్డిని విడుదల చేయాల ని ఎంపీ డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## విజయవంతంగా స్వచ్ఛసంక్రాంతి, విబి-జి రామ్ జి గ్రామసభలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో 2025డిసెంబర్ 20 నుండి 2026 జనవరి4తేదీ వరకు అన్ని గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాం తి పేరిట పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిం దని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం 25 గ్రామ పంచాయతీ లలో ప్రజ లకు గ్రామసభల ద్వారా పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబి-జి రామ్ (జి) చట్టం గురించి వేతనదారులకి గ్రామస్తులకు పాంప్లెట్లు,పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. 125 రోజుల వేతన ఉపాధి హామీ, గ్రామ పంచాయతీల ద్వారా వికసిత్ గ్రామపం చాయతీ ప్రణాళిక, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం, శక్తివంతమైన నిరుద్యోగ భృతి తదితర ప్రధాన అంశాల గురించి ప్రజలకు, వేతన దారులకు అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభలలో డిప్యూటీ ఎంపీడీవో శశారదాదేవి, ఏ పి ఓ మురుగేషన్, జేఈ సుబ్రహ్మణ్యం, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించండి : తహశీల్దార్



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి అని తహశీల్దార్ లోకనాథ పిళ్లై అన్నారు మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికల భాగంగా సమస్యల అర్జీలపై సిబ్బందికి పలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో మ్యుటేషన్ 2 రేషన్ కార్డు 3 దారి సమస్య 3 పొసిషన్ సర్టిఫికెట్ 2 ఆన్లైన్ అడంగల్ వన్ బి 2 ఎఫ్ లైన్ పిటిషన్ 2 మొత్తం 14 అర్జీలు రాగా అందులో 5 సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం అయినది మిగిలినవి దశలవారీగా పరిష్కరించబడునని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్జీదారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ తంత్ర జ్యోతిష్యుడు రుక్మధరావు కు ఘన సన్మానం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** మూడో ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులోని సత్యసాయి ఆధ్యాత్మిక నగరిలో శనివారం ఈ మహాసభలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా సోమవారం శ్రీ నందమూరి తారక రామారావు కళావేదికపై జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో తంత్ర జ్యోతిష్యంలో ప్రతిభ చూపించిన




చిత్తూరు జిల్లా పెనుమూరు మండలానికి చెందిన ప్రముఖ తంత్ర జ్యోతిష్యుడు చింత రుక్మధరావుకు ఘనంగా సన్మాన సత్కారాలు జరిగాయి. గతంలో ఈయనకి అభిలాష హెల్పింగ్ అండ్ ఆర్గనైజర్ వారి ఆధ్వర్యంలో జ్యోతిష్య సామ్రాట్, సుమన్ ఆర్ట్ థియేటర్ వారి ఆధ్వర్యంలో జ్యోతిష్య రత్న, అవార్డులు కూడా దక్కడం జరిగింది. చింతా రుక్మాంధ్ర రావు జ్యోతిషశాస్త్రంలో తంత్ర శాస్త్రం ద్వారా సమస్యలకు పరిష్కారాలను చూపే తంత్ర జ్యోతిష్యుడు గా సమాజానికి ఆయన అందిస్తున్న సేవలకు దక్కిన గొప్ప గౌరవం ఈ ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్య అతిథులు అయిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ఏపీ సాంస్కృతిక మండలి చైర్ పర్సన్ తేజస్విని, కర్ణాటక రాష్ట్ర మాజీ సభాపతి రమేష్ కుమార్, దివ్య సాహస్రావాదిని నాగఫణి శర్మ, నన్నపునేని రాజకుమారి సమక్షంలో నాకు ఈ సన్మాన సత్కారం జరగడం వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లతో కేటుగాళ్లపై పోలీసులు ఉక్కుపాదం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్ నిర్వహి స్తున్నట్లు డిఎస్పీ గీతా కుమారి పేర్కొన్నారు. సోమవారం గూడూరు రూరల్ మండలంలోని ఇందిరమ్మ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వాజెండ్ల ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించామని అలాగే గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనా లకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమా దాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుంద న్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదం డ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అను మానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



తమపై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్లో ఫిర్యాద చేయవచ్చన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎవరైనా అనుమానితులు కన్పించినా, ఏదైనా సమాచారం ఉన్నా వెంటనే 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. గూడూర్ రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్సైలు తిరుపతయ్య, మనోజ్ కుమార్, సురేష్ బాబు, శిరీష ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ పిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఇ న్చార్జి కమిషనర్ వెంకటరామి రెడ్డి చెప్పారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ.. పీజీ ఆర్ఎస్ కార్యక్ర మంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో విచారించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.లోకేష్, ఎస్ఈ పి నాగేంద్ర, ఆర్వో గోపాలకృష్ణవర్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో పల్లెలకు మౌలిక వసతులు

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంతో పల్లెలకు



మౌలిక వసతులు ఏర్పాటు అవుతు న్నాయని జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు. ఆయన సోమవారం నెల్లేపల్లి పంచాయతీలో వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ప్రారంభోత్సవం పారిశుద్ధ్య గ్రామసభ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పనులను 125 రోజులు పొడిగిం చారన్నారు దీని ద్వారా గ్రామీణ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందవ చ్చునని ఆయన అన్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీలు మరింత అభివృద్ధికి చెందుతాయన్నారు. అనంతరం వికసిత్ భారత్ జి రామ్ పథక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరులో విద్యా భారతి శిశు మందిర్ పాఠశాల ఏర్పాటుకు సన్నాహాలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**



భారతీయ సంస్కృతి ,విలువలు, నైపుణ్యత, నాణ్యత గల విద్యను అందించే లక్ష్యంతో విద్యా భారతి ఆధ్వర్యంలో శిశుమందిర్ పేరుతో ఒక ఆంగ్ల మాధ్యమ పాఠశాలను చిత్తూరులో ఏర్పాటు చేయడానికి విద్యావేత్త, బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా అధ్యక్షతన సోమవారం ప్రథమ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ విద్యా భారతి కార్యనిర్వాహక కార్యదర్శి కన్నా భాస్కర్ ఉగాది నాడు శిశు మందిర్ ఏర్పాటుకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థుల సంపూర్ణ వికాసం పై దృష్టి సారిస్తుందని , 2026 - 27 విద్యా సంవత్సరంలో నర్సరీ, ఎల్ కేజీ, యు కేజీ ఒకటవ తరగతులతో ఆంగ్ల మాధ్యమంలో చిత్తూరులో శిశు మందిర్ పాఠశాల ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ప్రారంభించామని తెలిపారు. గత 50 ఏళ్లుగా అలుపెరుగని కృషి చేస్తున్న విద్యా భారతి, రెండు తెలుగు రాష్ట్రాల్లో 400 పైగా పాఠశాలలు నడుపుతూ ఉందని, అదే క్రమంలో అత్యున్నత విద్యా ప్రమాణాలతో చిత్తూరులో శిశు మందిర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి జిల్లా అధ్యక్షులు గల్లా సురేష్, కార్యదర్శి రవికుమార్, ప్రాంత శిక్షణ ప్రముఖ్ సంజీవయ్య, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ రవీంద్రనాథ్, లయన్ మురుగేష్ , ఆడిటర్ సుమంత్ ,శివకుమార్ , స్థానిక నాయకులు ఉమాపతి, రవి నాయుడు, రెడ్డి మస్తాన్ , హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్‌లో బాష్యం విద్యార్థి ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**



శ్రీపురం కాలనీ కేటీ రోడ్డులోని భాష్యం పాఠశాల లో 8వతరగతి చదువుతున్న విద్యార్థిని కే ఖ్యాతి తన అసమాన ప్రతిభతో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో బంగారు, కాంస్య పతకాలను సాధించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల మధ్యప్రదేశ్ గ్వాలియర్లో జరిగిన 1000 మీటర్ల స్కేటింగ్ రేస్లో కాంస్య పతకాన్ని సాధించింది. అలాగే రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్లో వైజాగ్ వేదికగా జరిగిన రోడ్స్ పోటీలల్లో బంగారు పతకంతో పాటు కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా సోమవారం భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ, రాయలసీమ జోన్ 2 జెఈడి ఎన్ లక్ష్మణరావు విద్యార్థిని అభినందించి సన్మానించారు. వారు మాట్లాడుతూ భాష్యం విద్య, క్రీడలు, వ్యాయామం, ప్రజానాత్మకత, విషయవిశ్లేషణ, శారీరక దృఢత్వం మానసికోల్లాసానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తమ పాఠశాలలో స్కేటింగ్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, స్విమ్మింగ్ క్రీడలలో విద్యార్థులకు శిక్షణను అందిస్తున్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన క్రీడను ఎంపిక చేసుకొని అందులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కోచ్ రాజేష్, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- సర్పంచ్ రూప రామ్మూర్తి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** కేంద్రం కొత్తగా తెచ్చిన వీబీజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి సర్పంచ్ రూపరామ్మూర్తి అన్నారు. చంద్రగిరి పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామి పథకంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూప రామ్మూర్తి మాట్లాడుతూ మొన్నటివరకు ఉపాధి హామీ పథకంలో కూలీలకు వంద రోజులు మాత్రమే పని దినాలు ఉండేవని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంచి కూలీలను ఆదుకుంటుందన్నారు. కూలీలకు అవగాహన కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, పని దినాలు పెంపు ప్రతి కూలీ సద్వినియోగం చేసుకోవాలని ఆమె వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వీబీజీ రాంజీ పథకంగా పేరు మార్చిందని ఆమె తెలిపారు. ప్రతి కూలీకి గిట్టుబాటు ధర కల్పించి, పంచాయతీలో విరివిగా ఉపాధి హామీ పనులు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. కూలీలకు గిట్టుబాటు కూలీ ధర కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ఎన్నో సంవత్సరాలుగా కూలీలు పనులు చేస్తూ లబ్ధి పొందుతున్నారని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కూలీ పనులు చేసి 125 రోజు పని దినాలు పూర్తిచేయాలని ఆమె తెలియజేశారు. ప్రతి కూలీకి రోజుకి 300 నుంచి 500 రూపాయల వరకు కూలీ గిట్టుబాటు అయ్యేటట్లు కూలీలు సైతం కష్టపడి పని చేయాలన్నారు. అనంతరం అధికారులు కొత్తగా రూపొందించిన ఉపాధి పథకం పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భార్గవి, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు అధికారులు, కూలీలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బైరెడ్డిపల్లి మండల టీడీపీ అధ్యక్షులు బియం కిషోర్ గౌడు, తహసీల్దార్ ప్రసన్నకుమార్, కూటమి నాయకులు

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి**



**తడ, మేజర్‌న్యూస్:** తడ మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను స్థానిక ఎమ్మెల్యే డా॥ నెలవల విజయశ్రీ, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి చేతులమీదుగా సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వే పూర్తయిన గ్రామాలలోని ప్రతి ఒక్క రైతుకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు ప్రతి రైతుకు ఇవ్వడం జరుగుతుందని, రీసర్వేలో ఏమైనా తప్పులు తడకలు ఉన్నట్లయితే సరి చేసుకోవచ్చని, ప్రతి ఒక రైతు సంతోషంగా ఉండటమే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సరే నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవంతో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ టిడిపి నాయకులు పూడి సెల్వం, టికె శ్రీనివాసన్, దువ్వూరు శ్యాంసుందర్ రెడ్డి, రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన నిరసన దీక్ష

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ తలపెట్టిన నిరసన దీక్ష రెండవ రోజుకు చేరింది. నిరసన దీక్షలో జనసేన పార్టీ నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతికి సమీపంలో ఉన్న వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలిపితే విద్యార్థులకు, వ్యాపారస్తులకు లాభసాటిగా ఉంటుందన్నారు. దీక్షలో జనసేన పార్టీ నాయకులు శేఖర్, వెంకటప్ప, చందు, దొరస్వామి, గీత,, మహిళలు పాల్గొన్నారు



## పీజిఆర్ఎస్‌కు 134 ఫిర్యాదులు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువు లోపు పరిష్కరించండి**

**దివ్యాంగులలో అర్హులైన వారికి పూర్తిగా పెన్షన్లు అందజేయడం జరుగుతుంది... జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. అర్జీదారుల ఫిర్యాదులను నిర్దేశించిన గడువు లోపుగా వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్ కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, రూరల్ ఎమ్మార్వో కళ్యాణి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసే లోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధి కారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు, తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను వాటిని తక్షణమే సంబంధిత అధికారులకు పంపించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి చెందేలా సమస్యల పరిష్కారం ఉండాలన్నారు. అర్హులైనదివ్యాంగులకు వారికి పూర్తిగా పెన్షన్లు అందజేయడం జరుగుతుంది. వివిధ వైద్య బృందల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పారదర్శకంగా వివిధ సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు దివ్యాంగుల దగ్గరకి జిల్లా కలెక్టర్ నేరుగా వచ్చి వినతుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులపై అలసత్వం వద్దు : ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం) కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా విచారించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 27 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్ అండ్ అడ్మిన్ ఇన్‌చార్జ్) ఎస్.ఆర్. రాజశేఖర రాజు, డీటీసీ డీఎస్పీ జె.రాంబాబు పాల్గొని ప్రజల సమస్యలను వినిపించారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యమని ఎస్పీ తెలిపారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని ఎస్పీ మరోసారి గుర్తు చేశారు.



## ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష

**రూ.3 లక్షలు జరిమానా: ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**జిల్లా పోలీసుల గుడ్‌ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ విజయం**

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు కీలక తీర్పును వెలువరించిందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు. నలుగురు ఎర్రచందన స్మగ్లర్లకు రూ.3లక్షల జరిమానాతో పాటు 5సంవత్సరాల జైలు శిక్ష విధిస్తున్నట్లు పేర్కొన్నారు. యర్రావారిపాలెం పోలీసులు 2018 సంవత్సరంలో తలకోన అడవుల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్లను పట్టుకొని యర్రావారి పాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ చంద్రగిరి మండలం, పట్టాభి రామాపురానికి చెందిన బీముల శ్రీరాములు(46), రామిరెడ్డిగారిపల్లెకు చెందిన పెండి హరి(36), చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్లకు చెందిన చుక్కల పాటి ఎర్రయ్య(30), కానూరు శివ(35)లు పట్టుబడ్డారన్నారు. కోర్టు తీర్పు చట్టాన్ని ఉల్లంఘించే వారికి ఇది ఒక గుణపాఠం అన్నారు. జిల్లాలో అడవుల సంపద ను కాపాడటానికి పోలీసులు దృఢసంకల్పం తో ఉన్నారని తెలిపారు. ఎర్రచందన అక్రమ రవాణాపై మా పట్టు కొనసాగుతుందన్నారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ విజయవంతమైందని తెలిపారు. ఈ కీలక కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో అద్భుతమైన కృషి చేసిన డీఎస్పీ బేతపూడి ప్రసాద్, చంద్రగిరి పర్యవేక్షణ అధికారి ఏ.అమరనారాయణ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గోపి, అప్పుడి యర్రావారి పాలెం సీఐ ఇమ్రాన్ బాషా, ప్రస్తుత ఎస్ఐ బి.వి.లోకేష్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు కానిస్టేబుల్ డి.దుర్గాప్రసాద్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## జీడి నెల్లూరు నియోజకవర్గ కాపు సంఘ అధ్యక్షుడుగా సిద్దయ్య శెట్టి

**ఎస్ ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం వివి పురం పంచాయతీ వివి పురం గ్రామానికి చెందిన సిద్దయ్య శెట్టిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాపునాడు సంఘ అధ్యక్షుడిగా ఎన్నిక చేశారు ఈ సందర్భంగా సిద్దయ్య శెట్టిని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ శాశ్వత పరిశీలకులు భీమనేని చిట్టిబాబు నాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని నియోజకవర్గంలో కాపుల అభివృద్ధికి సహాయ పడతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, మాజీ ఎంపిటిసి గిరి నాయుడు, దేవరాజులు నాయుడు, ప్రధాన కార్యదర్శి చిట్టి రెడ్డి, పుల్లూరు దాము తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పరమహంస యోగానంద జయంతి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక పరమ హంస యోగానంద విద్యాలయం నందు గురువు జయంతి వేడుకలు ఎంతో ఘణంగా నిర్వహించారు. ఆయన జయంతి పురస్కరిం చుకొని ఉదయం పూట భజనలు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురూజీ భక్తులు నారా యణ శెట్టి, చంద్రశేఖర్, శ్రీ గణపతి శాస్త్రి,



కోదండప్ప, విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ వైస్ ప్రిన్సిపల్ పార్థీవులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు పరమహంస మన దేశంలో జన్మించి పశ్చిమ దేశాల కు వెళ్లి, అనేక మంది పాశ్చార్యులకు క్రియ యోగాలి గొప్పతనాన్ని తెలిపి లక్షల మంది భక్తులను పొంది వారి జీవితాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని ఎంతో చక్కగా విద్యార్థులకు తెలిపారు ప్రతి ఒక్క విద్యార్థి పరమహంస యోగానంద ఆదర్శాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గోదాదేవి ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకోండి

– కుప్పం పట్టణ పరిధిలోని మహిళలకు, బాలికలకు సువర్ణావకాశం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం వికాస తరంగిణి తరపు నుండి ధనుర్మాస సందర్భంగా బాలిక లకు గోదాదేవి ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను, మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని కుప్పం వికాస తరంగిణి నమ్మాళ్వార్ గోష్టి తెలిపారు.ఆసక్తి గలవారు తమ పేర్లను నమోదు చేసుకోవా ల్సిందిగా వారు కోరారు.పోటీలను ఈ జనవరి 11 వ తేదీ పట్టణంలోని టి.బి.రోడ్ లో ఉన్న శ్రీసుజ్ఞానానంద ఆశ్రమంలో జరుగుతాయి అని తెలిపారు.ఆసక్తి గలవారు తమ పేర్లను గూ గుల్ ఫామ్ లో నింపవలసిందిగా తెలిపారు. మరిన్ని వివరాల కోసం క్రింది 9676124756, 9963986620 నెంబర్స్ ను సంప్రదించాలని తెలిపారు. నమోదు చేసుకోవడానికి ఆఖరి రోజు 08.01.2026 గురువారం సాయంత్రం 5 గంటల వరకు అన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాల సిబ్బంది ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసా య సహకార సంఘాల సిబ్బంది యూనియన్ జెఎసి ఇచ్చిన పిలుపు మేరకుఆందోళన కార్యక్రమం నిర్వహి చారు. సోమవారం ఉదయం పిఏసిఎస్ కార్యాలయాల ఎదుట సిబ్బంది జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ రామానాయుడు పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలు



నిర్వహించారు. ఎంతో కాలంగా పరిష్కారం కాని వివిధ డిమాండ్లపై ఆందోళన చేసిన సిబ్బంది ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇడిమాండ్ చేశారు. సహకార సంఘాల సిబ్బంది రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా గూడూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ హరికృష్ణ కుమార్ సూపర్వైజర్స్ రామ్ సాయి చంగయ్య మరియు గూడూర్ నంబర్ 24 సీఈవో యనమల నారాయణ జయంపు సీఈవో నారాయణరెడ్డి సహకార సంఘాల సిబ్బంది కూడ పాల్గొన్నారు.

## వెదురుకుప్పంలో స్వచ్ఛ సంక్రాంతి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలంలో పలు పంచాయితీల్లో స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభలు సర్పంచుల ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామాల్లో పారిశు ధ్యం, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాల సంబంధించిన గ్రామ సభలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, డి ఎల్ డి ఓ రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో



మాధవి, వెదురుకుప్పం విఆర్ఓ నరసింహారెడ్డి, సర్పంచులు,జడ్పిటిసి సుకుమార్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, పంచాయతీ అభివృద్ధి అధికారులు కోదండరామిరెడ్డి, వెంకటేష్, నరేష్, ధనంజయ, ధనలక్ష్మి, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ శ్రామికులు , ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామసభ నిర్వహణ ఉ ఉపాధి హామీ పథకం మార్పులు

– అవగాహన మరియు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ

**తవణంపల్లి మేజర్ న్యూస్:** తవణంపల్లి మండలం, అరగొండ గ్రామపంచాయతీలో సోమవారం గ్రామసభలో వికసిత్ భారత్ ఉ రోజ్గార్, ఆజీవిక హామీ మిషన్ (గ్రామీణ) చట్టం, 2025 జిఆర్‌ఏ ఎంజిఏసిటి 2025) ప్రకారంఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పు లు, కొత్త విధానాలు, ప్రయోజనాలపై రైతులు, శ్రామికులు, గ్రామ ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించడం జరిగింది. గ్రామసభలో వివరించిన ముఖ్య అంశాలుఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజుల నుంచి 125 రోజుల ఉపాధి కల్పన15 రోజుల లోపు పని కల్పించని పక్షంలో స్వయంచాలక నిరుద్యోగభృతిగ్రామాభివృద్ధికి ప్రాధాన్యతతో చేపట్టే పనులు నీటి సంరక్షణ పనులుగ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి జీవనోపాధి అభివృద్ధి పనులువాతావరణ మార్పు నివారణ పనులురైతులకు, శ్రామికులకు లభించే లాభాలు ఎస్‌హెచ్‌జిలు గ్రామ స్థాయిలో ఉపాధి అవకాశాల విస్తరణజ ఈ సివిజిఆర్‌ఏ ఎంజి మొబైల్ యాప్, ఎన్ఎంఎంఎస్ లాగిన్విధానంపైఅవగాహనవికసిత్ భారత్ ఏ2047 లక్ష్యలసాధనలోగ్రామాలపాత్రఈసందర్భంగా గ్రామాభివృద్ధి,



ఉపాధి హామీలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమనివివరించబడినది. గ్రామ ప్రజలు, రైతులు, శ్రామికులు కు గ్రామసభ ద్వారా తెలియజేశారు అదేవిధంగా స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమం అన్ని పంచాయతీలో ఎంపీడీవో ఆధ్వర్యంలో పరిశుభ్రత గ్రామంలో చెత్త లేని గ్రామాలుగా పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారుఈకార్యక్రమంలో ఏపిఓ బాల గ్రామ సర్పంచులు కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు అందరూ సహకరించాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు అందరూ సహకరించాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. వీరపల్లి పంచాయతీ సుద్దగుండ్లపల్లి గ్రామంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీవో బాలాజి పరిశీలించారు. ఏఎన్ఎంలు మినహా మిగతా అందరూ సచివాలయ సిబ్బంది ఈ సర్వే కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని, ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని, కుటుంబానికి సంబంధించిన అందరు కుటుంబ సభ్యుల యొక్క సంపూర్ణ వివరాలను ఈ సర్వే ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. గ్రామస్తులకు అందరికీ ఈ సర్వే గురించి అవగాహన కలగజేయాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ను ఆయన ఆదేశించారు. మండలంలో 18037 కుటుంబాలకు సంబంధించి సర్వే జరుగుతున్నట్లు, 354 కుటుంబాలకు సంబంధించి సంపూర్ణంగా సర్వే పూర్తి చేయడం జరిగిందని మిగతా సర్వేను త్వరలో పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఆయా కుటుంబాలలోని కుటుంబ సభ్యుల వివరాలన్నీ నమోదు చేస్తేనే ఆ కుటుంబానికి



సంబంధించిన సర్వే పూర్తి అవుతుంది కాబట్టి అందరు గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.

## మాట తప్పడం టిడిపి ప్రభుత్వానికి అలవాటే -వైసిపి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాట తప్పడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటేనని నియోజకవర్గ వైద్య విభాగ అధ్యక్షుడు డాక్టర్ కోలారు వెంకట ప్రకాష్ ఎ ద్దావా చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తుడా పరిధిలోకి



చేర్చిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రత్యేక దృష్టి వల్లనే రెండు మండలాలు తుడా పరిధిలోకి వెళ్లడం జరిగిందన్నారు. కార్వేటి నగరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా 50 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రజలకుమరింత చేరువ చేశారన్నారు. తుడా పరిధిలో ఉన్న వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో కూటమి ప్రభుత్వం కలప లేకుండా వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదన్నారు. యువగలం లో నారా లోకేష్ వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరు పతి జిల్లాలో చేర్పిస్తానని మాట ఇవ్వడం వాస్తవం కాదా అని ఆయన నిలదీశారు. ఎన్నికల సమయంలో కార్వేటినగరం మండలానికి బాదు డే బాదుడు కార్యక్రమానికివచ్చేసిన అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్వేటినగరం నడిబొడ్డున శ్రీ వేణుగోపాల స్వామి సాక్షిగా వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చుతానని చెప్పిన వాగ్దానం వాస్తవం కాదా? అని నిలదీశారు. సాక్షత్తు ఒక ముఖ్యమంత్రి మాటే నీటి మూటలు అయితే చెప్పినది చేయక మాది మంచి ప్రభుత్వం అని మీరు ఎలా చెప్పగలరని కూటమి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు.

### పోలీస్ ప్రధాన కార్యాలయంలో మీకోసం

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా విని, సంబంధిత అధికారులకు తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఏ ఆలస్యం చేయరాదని, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో మొత్తం 101 ఫిర్యాదులు స్వీకరించబడి, వాటిని సంబంధిత అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, సీఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షుడిగా గౌడపేరు చిట్టిబాబు నియామకం

– కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు

**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షుడిగా గౌడపేరు చిట్టిబాబులు నియమితులయ్యారు. రాష్ట్రంలో జిల్లా, నగర అధ్యక్షల నియామకాల విషయంలో ఏఐసీసీ ప్రత్యేక దృష్టి సారిం





చడంతో ఏఐసీసీ పరిశీలకులు ప్రత్యక్షంగా ఆయా జిల్లాల పార్టీ అనుబంధ సంఘాల నాయ కులు, కార్యకర్తల నియామకాలపై అందరి అభిప్రాయాలను సేకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో కూడా ఏఐసిసి, పిసిసి పరిశీలకులు నియోజకవర్గాల వారీగా పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను ప్రత్యక్షంగా తెలుసుకుని మెజారిటీ అభిప్రాయం ప్రకారం జిల్లా, నగర అధ్యక్షల పేర్లను ఏఐసీసీకి పంపించడం జరిగింది. ఇందులో తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా బాల గురవం బాబు తిరిగి నియమితులయ్యారు. అలాగే తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గౌడపేరు చిట్టిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ఆదేశాలను జారీ చేసింది. వీరి నియామకాలు తక్షణం అమలులోకి వస్తాయని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ కేసి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షుడిగా నియమితులైన గౌడ పేరు చిట్టిబాబులు మాట్లాడుతూ తమకు తిరిగి పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ, జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ,పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి , ఏఐసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ , ప్రధాన కార్యదర్శి ఏపీ ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్ ఏఐసిసి కార్యదర్శి ఏపీ ఇన్చార్జ్ గణేష్ కుమార్ యాదవ్ ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి కృతజ్ఞతలు తెలిపారు.

## జనవాణిలో వినతుల వెల్లువ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జనసేన నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు జనసేన పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్ ఆధ్వర్యంలో జనవాణికార్యక్రమం సోమవారం నిర్వహించారు. నరేష్ రాయల్ మాట్లాడుతూ జనసేన కేంద్ర కార్యాలయం, మా నియోజకవర్గ ఇంచార్జ్ చిన్న రాయల్ ఆదేశాల మేరకు ఈ జరవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.



పుంగనూరు నుండి రామసముద్రం రోడ్డు, రాసపల్లి రోడ్లు గుంతలమై ఉన్నాయని వాహన చోదకులు చాలా ఇబ్బంది పడుతున్నారని శాశ్వత పరిష్కారం చూపాలని వినతి పత్రం సమర్పించారన్నారు. ఈ విషయాన్ని మా అధినాయకుని దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చూపుతామన్నారు అలాగే ఎంసీ పల్లికి చెందిన ఒక రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇచ్చి ఇప్పటికి ఆరు నెలలు గడుస్తున్నా కనెక్షన్ ఇవ్వలేదని తెలిపారని ఈ విషయం ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు తెలిపామని ఆ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్‌లో టిడ్కో సముదాయాలు ఎమ్మెల్యే పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ వద్ద నిర్మిస్తున్న టిట్కో గృహ



సముదాయాన్ని సోమవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోసందర్శించారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, గృహాలను సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, వీలైనంత త్వరగా ఇళ్లను అందజేయడంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పనులు నాణ్యతను పరిశీలించారు. ప్రతి పేదవాడికి నాణ్యమైన సొంత ఇల్లు అందించాలన్నదే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం అని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో సోమవారం ఓపెన్ డే కార్యక్రమం జరిగింది. పుత్తూరు పరిసర ప్రాంతాల జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులను పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆహ్వానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన ప్రాక్టీకల్స్



నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇంకా ఉన్నత విద్యా అవకాశాల గురించి వారికి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ చక్కటి మౌలిక వసతులు, అత్యున్నత విద్యార్హతలు గల అధ్యాపక బృందం గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు విద్యార్థుల భవిష్యత్తును బంగారమయం చేస్తుందన్నారు. కళాశాలలో అన్ని సైన్స్ లాబరేటరీలను సందర్శించారు. రాబోయే ఇంటర్ పరీక్షలకు ఉపయోగపడే మార్గదర్శనం మాకు లభించిందని ఇంటర్మీడియట్ విద్యార్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, కార్యక్రమ నిర్వాహకులు నరసింహులు, డాక్టర్ ఎం. శ్రీనివాసులు, డాక్టర్ పి.సుజన, డాక్టర్ పి. హరిబాబు, డాక్టర్ పి, గాయత్రి, ఎస్. పద్మావతి, డాక్టర్ సురేష్, డాక్టర్ సామ్సన్ రాజు, మురళీ మోహన్ రెడ్డి తదితర అధ్యాపకులు, వివిధ జూనియర్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కంగుందిలో అంతర్జాతీయ బౌల్డరింగ్ ఫెస్టివల్

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కంగుందిలో 5 రోజులు అంతర్జాతీయ బౌల్డరింగ్



ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నశీ పేర్కొన్నారు. సోమవారం కంగుందిలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడ, తదేకం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బౌల్డరింగ్ ఫెస్టివల్‌తో కంగుందికి ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. నేటి నుండి ఐదు రోజులపాటు కంగుందిలో జరిగే బౌల్డరింగ్ ఫెస్టివల్‌కు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో కంగుందిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బౌల్డరింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐదు రోజులు పాటు జరిగే కార్యక్రమంలో ప్రతిరోజు ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, బౌల్డరింగ్, రాక్ క్లైమిక్స్, కల్చరల్ ప్రోగ్రామ్స్, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో దేశ విదేశాల నుండి ఎంతోమంది పాల్గొనున్నట్లు తెలిపారు. ఇండియన్ మౌంటెన్ ఫెడరేషన్ తరఫున పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇక్కడి యువతకు సైతం రాక్ క్లైమింగ్స్, బౌల్డరింగ్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బౌల్డరింగ్ ఫెస్టివల్‌కు వచ్చే క్రీడాకారులు, పర్యాటకుల కోసం కంగుందిలో 30 హెూంస్టే గృహాలను సిద్ధం చేసినట్లు తదేకం ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ బౌల్డరింగ్ ఫెస్టివల్ ముగింపు వేడుకలకు మంత్రులు, కలెక్టర్ కూడా వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపూర్ణ ధనశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, లయన్స్ క్లబ్ మహేష్, తదేకం ఫౌండేషన్ సీమ, మాధవి, సుధా, శిరీషా, అభ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ జూనియర్ కళాశాల 1976–78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల 6వ వార్షిక ఆత్మీయ సమావేశం సోమవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ డీఈఓ వెంకట సునీల్ హాజరై మాట్లాడుతూ విజ్ఞానాన్ని అందించి జీవితాలకు మార్గ నిర్దేశం చేసిన మాతృ కళాశాలను విస్మరించకుండా తమ వంతు సేవ చేస్తున్న పూర్వవిద్యార్థుల సేవ అభినందనీయమన్నారు. అర్ధ శతాబ్దం తర్వాత కూడా సేవా భాగ్యంతో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, క్రీడా సామాగ్రిని వితరణ చేసిన పూర్వ విద్యార్థులు నేటి తరానికి ఆదర్శప్రాయనీయులని కొనియాడారు. సేవాభావం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచి, కళాశాల ప్రగతికి బలమైన పునాదిగా మారాలని ఆయన ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులతో కలిసి



ఆయన 2025 ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు నగదు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ భీమప్ప, పూర్వ అధ్యాపకులు రంగనాథ్ పిళ్ళై, ప్రస్తుత ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు, పూర్వ విద్యార్థులు డాక్టర్ శ్రీనాథ్, వెంకట సుబ్బయ్య, శివ శంకర బాబు, బాలాజి ప్రసాద్, అధ్యాపకులు ప్రియవర్ధన బాబు, డాక్టర్ చెన్నా రెడ్డి, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యదర్శిగా విజయ్ కుమార్

**ఆయనను సన్మానించిన బలిజభవన్ డెవలప్‌మెంట్ సొసైటీ నేతలు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** టిడిపి తిరుపతి పార్లమెంట్ జిల్లా



కార్యదర్శిగా నియమించబడిన టిడిపి నగర మాజీ అధ్యక్షులు జెడబ్ల్యు విజయ్ కుమార్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని బలిజభవన్ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు ఆకాంక్షించారు. సోమవారం నగరంలోని ప్రైవేట్ హెూటల్‌లో బలిజ భవన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యదర్శిగా నియమింపబడిన జెడబ్ల్యు విజయ్ కుమార్‌ను సభ్యులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. బిబిడిఎస్ సభ్యులు మాట్లాడుతూ జెడబ్ల్యు విజయ్‌కుమార్ గతంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి వార్డ్ కౌన్సిలర్,నగర అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేశారని, ప్రజలకు చేసిన సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సెక్రటరీగా నియమించడం హర్షదాయకమని, ఆయన మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షస్తూ,కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సన్మాన కార్యక్రమంలో బలిజ భవన డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు,జనరల్ బాడీసభ్యులు బలిజ భవన్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు,ఆత్రాజీ శేఖర్, చిన్నా రాయల్, దేపూరు భాస్కర్, టీ మురళి, గుట్ట నాగరాజు రాయల్, ముక్కు సత్తివంతుడు, చక్రి రాయల్,జై రాయల్ ఘనంగా సన్మానించారు.

## పనబాక లక్ష్మిని కలసిన ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు టిటిడి బోర్డు మెంబరు డాక్టర్ పన బాక లక్ష్మి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో నాయుడుపేటకు విచ్చేసిన



సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి మనోజ్ కుమార్ సోమవారం నాయుడుపేట పట్టణంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సత్కరించారు. గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి మనోజ్ కుమార్ ను తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు టిటిడి బోర్డు మెంబరు డాక్టర్ పనబాక లక్ష్మ ,సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాగే సాటి అధికారులకు అండగా ఉంటూ మరెన్నో ఉన్నతి పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు. ఆయన పలువురు ఉన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి... స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సంక్రాంతి.. స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి హబీబ్ తెలిపారు. సోమవారం పెనుమూరు సచివాలయ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ



సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ ఢిల్లీ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతి.. స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో పొడి చెత్త తడి చెత్తను సేకరించి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను వీరి వీరిగా చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## పనులకు బిల్లులు చెల్లించండి సార్.. నడవలూరు సర్పంచ్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పంచాయతీలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచ్ గణపతి రెడ్డి డిమాండ్ చేశారు సోమవారం నడవలూరు గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ జి రామ్‌జీ అనే కార్యక్రమం నడవలూరు గ్రామంలో కృష్ణ మందిర్‌లో జరిగింది. పంచాయతీ కార్యదర్శి సుమలత పంచాయతీలో జరిగిన పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు. సర్పంచ్ గణపతి రెడ్డి మాట్లాడుతూ తమను అభివృద్ధి పనులు పారిశుద్ధ పనులు మంచినీటి పంపుల మరమ్మత్తు ఉంటే పనులను చేపట్టిన రాజకీయ ఒత్తులతో తమకు బిల్లులు మంజూరు చేయకుండా నిలిపివేస్తున్నారని వాపోయారు. తాను ఎన్నో వ్యయ ప్రయోసలకు ఓర్చుకుని గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టిన ఖర్చుపెట్టి బిల్లులు మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు పారిశుద్ధ పనులు చేపట్టానాని సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టిన గ్రామ అభివృద్ధి కోసం గ్రామ



అభివృద్ధి ఇలాగే కొనసాగితే గ్రామ అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు తమ వీధుల్లో విధులైట్లు పారిశుధ్య పనులు కూడా నోచుకోలేదని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల మధ్య అవగాహన లేకపోవడంతో గ్రామ అభివృద్ధి కుంటపడుతుందన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యుత్తు చార్జీలు తగ్గింపు

## - తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గింపు అనే అంశంపై రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యుత్ చార్జీలు భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకొని దేశంలో తొలిసారి విద్యుత్ ఛార్జీలను తగ్గించడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు నాయకత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుపరిపాలన అందిస్తూ ప్రజలు మన్ననలను పొందడం నిదర్శనమే విద్యుత్ చార్జీలు తగ్గింపు అని అన్నారు. జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గిస్తానని ప్రగల్బాలు పలికారు. అధికారం ఉన్న రోజుల్లో విద్యుత్ వ్యవస్థను అనిచ్చితి ఆర్థిక ఒత్తిడి గందరగోళం లాంటివి ప్రజలు ఎదుర్కొన్నారు విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు ప్రజల జీవితాలతో ముడి పడినటువంటి అత్యంత కీలకమైనటువంటి రంగం అటువంటి రంగాన్ని జగన్మోహన్ రెడ్డి మూర?పు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారు. దానికి నిదర్శనమే 9 సార్లు ఐదేళ్ల కాలములో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలను పెంచి 32 వేలు కోట్ల రూపాయలని ప్రజలపై భారం మోపాడు విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలని అల్లాడిపోయే విధంగా చేశారు. తన మూర?పు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొని, ఒక లక్ష 29 లక్షలు కోట్లు అప్పులను మిగిల్చారు. దుర్మార్గమైన పాలన సాగించి కమిషన్ల కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి తన జేబులు నింపుకున్నటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్నిస్తే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఇబ్బందులు పాలు చేశారు తన పరిపాలనలో 2024 లో కూటమీ ప్రభుత్వం అధికారంలోకి ప్రజలు ఆశీస్సులతో వచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం విద్యుత్ వ్యవస్థను గాడిని పెట్టేందుకు సంస్కరణలు చేపడుతూ ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీ పెంచకుండా ప్రజలపై భారం మోపకుండా వేలకోట్లు భారాన్ని ప్రభుత్వమే భరించే విధంగా నిర్ణయాన్ని తీసుకున్నటువంటి ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ యొక్క ట్రూ అప్ చార్జీలను 4498 కోట్లు ప్రభుత్వమే భరిస్తుంది అని ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమీ ప్రభుత్వానికి దక్కుతుంది అని గురవారెడ్డి అన్నారు. 1999 లో ఏపీ ఆర్ సి ఏర్పాటయితే నాటి నుంచి తొలిసారి ట్రూ డౌన్ చార్జీలను నమోదు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణ ముఖ్య కారణం అదేవిధంగా ట్రూ డౌన్ అమలు ద్వారా ప్రజలపై విద్యుత్ ఛార్జీల్లో యూనిటీకి 13 పైసల్ తగ్గించినటువంటి ప్రజా ప్రభుత్వం చంద్రబాబును అడిగారు నాయకత్వంలో ప్రజల సంక్షమానికి పెద్దపెటు వేసేటటువంటి కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ ఘనత దక్కుతుందని గత ప్రభుత్వాలకు భిన్నంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కష్టాలు ఇబ్బందులు పడ్డటువంటి ప్రజల్ని గట్టునేసేటటువంటి సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని గురువారెడ్డి అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ చార్జి 3.50 పైసలు వసూలు చేస్తే చంద్రబాబు నాయుడు గారి పాలనలో 1.50 పైసలు వసూలు చేస్తున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, అదేవిధంగా రోజురోజుకు మారుతున్న పరిస్థితులు అనుకూలంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్తును కొనుగోలు చేయడం, రాష్ట్రంలో రెన్యూవబల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్తిస్తూ సోలార్ పవన విద్యుత్ విద్యుత్ ఏర్పాటు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో ముందుకు పోతున్న విషయాన్ని ప్రజలకు తెలియపరుస్తూ ఆ యొక్క ఎస్సీ, ఎస్టీ ప్రజలకు సోలార్ పవర్ ని ఉచితంగా రూఫ్ టాప్ లు అందిస్తూ బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నాం అని గురవారెడ్డి అన్నారు.

# మైక్రో ఇరిగేషన్‌తో రైతుల ఆదాయం పెరుగుతోంది

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతులు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా ఆధునిక సాగునీటి పద్ధతులు ఏర్పాటుకు ఉద్యానవన రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కల్టెట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హాల్లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఏపీఎంఐపీ కార్యక్రమం అమలపై ఉద్యానవన రంగానికి అధిక ప్రాధాన్యతపై వివిధ కంపెనీలు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ పథకం ద్వారా నీటి పొదుపుతో పాటు పంట ఉత్పాదకత, నాణ్యత పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతోందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 31 మండలాల్లో ఇప్పటివరకు 1,30,647 హెక్టార్ల విస్తీర్ణంలో మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు ఏర్పాటు చేయగా, 1,32,629 మంది రైతులు లబ్ధి పొందినట్లు కలెక్టర్ వివరించారు. ఇంకా జిల్లాలో 95,752 హెక్టార్ల విస్తీర్ణంలో మైక్రో ఇరిగేషన్ అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే 7 సంవత్సరాల కంటే ముందు డ్రిప్ ఇరిగేషన్ పొందిన రైతులు మళ్లీ కొత్త డ్రిప్ వ్యవస్థకు అర్హులని స్పష్టం చేశారు. కుప్పం, పలమనేరు, పుంగనూరు ప్రాంతాల్లో కూరగాయలు, పూల పంటలు, చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, నగరి ప్రాంతాల్లో మామిడి పంటలకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు విస్తృతంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ కింద ఎస్సీ, ఎస్టి చిన్న, అతి చిన్న రైతులకు వంద శాతం సబ్సిడీ, ఇతర అర్హ రైతులకు 90 శాతం, పెద్ద రైతులకు 50 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు అన్ని వర్గాల రైతులకు 50 శాతం సబ్సిడీ వర్తిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకుని నీటి పొదుపుతో పాటు అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి పి వి రమణ, ఏపీ డి ఫజురునిష, ఎమ్ ఐ డి సి నరేష్, మరియు జిల్లా లోని వివిధ మైక్రో ఇరిగేషన్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే పై రాష్ట్ర కాపునాడు నాయకుడు ఫైర్



**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్ర కాపునాడు నాయకుడు డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రావులపాలెం వైసిపి మాజీ ఎమ్మెల్యే శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని స్థాపించే క్రమంలో అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయకూడదని హితవు పలికారు. ఒకప్పుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించే క్రమంలో తాము అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా నీ దిగజారుడుతనానికి ఇది నిదర్శనమని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పేంతవరకు నీ వెంట బలిజ సంఘం పయనిస్తుందన్నారు. తాను అన్ని కులస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ అందరిని కలుపుకొని వెళతానని తెలిపారు. అదేవిధంగా తాము రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామని తెలిపారు.

# ప్రతి పంచాయతీలో 125 రోజులు పని దినాలు కల్పన



**పెనుమూరు, మేజర్ న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం విబి జిరాంజీ గా పేరును మార్పుదల చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేయడమైనది. మండల ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సాతంభాకం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో కొత్తగా వచ్చిన మార్పులను గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీ గుణ శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం 100 రోజుల ఉపాధి హామీ పనులను 125 రోజులకు పెంచడం జరిగినది. అలాగే వేతన దారులు నిరుద్యోగ భృతి పొందే హక్కును చట్టంలో పొందు పరచడమైనది,కూలీలకు పనిచేసిన దినాల కు వేతన చెల్లింపులు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేతనాలు ఆలస్యం జరిగితే ప్రతి ఆలస్యమైన రోజులకు పరిహారం కూడా వేతనాలతో పాటు అందజేస్తామన్నారు. అలాగే నీటి భద్రత నీటి సంరక్షణ పనులు గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి పనులు రైతుల జీవనోపాధి మెరుగదల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ నందు రైతులకు కూలీల కొరతను నివారించేందుకు వ్యవసాయ పనుల కోసం 60 రోజులు కేటాయించే అవకాశాన్ని క కొత్త చట్టంలో ఏర్పాటు చేశారు. ఈ చట్టానికి సంబంధించిన సమాచారం గ్రామపంచాయతీ పరిధిలో అందుబాటులో ఉండేటట్లు మార్పు చేయడమైనది .ఈ చట్టం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలవుతుంది అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ కే వరదరాజులు , పంచాయతీ కార్యదర్శి మనోరంజని , ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బిజెపి నాయకులు

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం నందు బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు ఆధ్వర్యంలో ప్రజల భూ సమస్యలను సోమవారం ఎం ఆర్ ఓ రాము దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ సందర్భంగా జగదీష్ రాజు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా బిజెపి జనత వారధి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలను ఎం ఆర్ ఓ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో టీవీఎస్ ప్రసాద్ అరవపల్లి వెంకట్ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# కోటకాడపల్లిలో ఏకీకృత కుటుంబ సర్వే



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని కోటకాడ పల్లిలో ఏకీకృత కుటుంబ సర్వేను పంచాయతీ కార్యదర్శి కృష్ణకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షమ పథకాలు అందజేసేలా కృషి చేస్తోందన్నారు. దీనికి గాను ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆర్థిక, సామాజిక, విద్య ఉద్యోగ వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ఉన్న డేటాను ఒక చోట చేర్చి పదే పదే వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా చేయడం, కొత్త బెనిఫిట్ కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఈ సర్వే చేసుకోవాలని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలోని ప్రతి ఇంటిని సర్వే చేస్తున్నామని తెలిపారు. సచివాలయ ఏఎన్ఎమ్ లావణ్య, వెల్ఫేర్ ఆఫీసర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# పదిలో ఫలితాలు సాధించడానికి ఎస్‌టియు ప్రయత్నం అభినందనీయం

**- జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** పదో తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించడానికి ఎస్ టి యు సంఘం నాయకులు చూపిన చొరవ అభినందనీయమని జిల్లా విద్యా శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం నగరం లోని స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అనుభవ జ్ఞులు, నిపుణులైన ఉపాధ్యాయులచే రూపొందించ బడిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎస్ టి యు సంఘం ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు రాబోవు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి ఈ మెటీరియల్ రూపొందించి దాతల సహకారంతో పంపిణీ చేయడం అభినందనీయమని ఇది విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఎంతో ఉపయోగపడు తుందని సంఘ నాయకులను అభినందించారు. అనంతరం చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాజ్, ఎస్ టి యు రాష్ట్ర సీనియర్ నాయకులు గంటా మోహన్ మాట్లాడుతూ ఎస్ టి యు సంఘం హక్కుల కోసం పోరాడడమే గాక బాధ్యతలు నిర్వర్తించడంలో కూడా ముందుంటుందని తెలియజేశారు. దాతలు కేశవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీధర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు త్యాగరాజు నాయుడు ల సహకారంతో సుమారు 50 వేల రూపా యలు విలువచేసే పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా వారి సేవా దృక్పథనికి ఎస్ టీ యు సంఘం పక్షన కృతజ్ఞత లు తెలియ జేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర ఉపాధ్యక్షలు దేవరాజులు రెడ్డి రాష్ట్ర కార్యదర్శి యువరాజు, జిల్లా ఆర్థిక కార్యదర్శి పురుషోత్తం సీనియర్ నాయకులు హేమచంద్రా రెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి రాధాకుమారి,జిల్లా అసోసియేట్ అధ్యక్షలు ఆటుకారు చంద్రశేఖర్, బొబ్బిలి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షలు చంద్రన్ సంఘ నాయకులు, గిరి, నాగభూషణం, లక్ష్మపతి కమలాపతి, ఢిల్లీ ప్రకాష్, ప్రహసిత్, సుబ్రహ్మణ్యం పిళ్ళై, సుల్తాన్, రంగనాథం, కిషోర్ కుమార్ రెడ్డి, మధుబాబు, సురేష్, మణి రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీలకు ఘన సన్మానం

**ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్**

తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మ, ఎమ్మెల్యే డాక్టర్ నెల వల విజయ శ్రీ లను నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షరాలు పనబాక లక్ష్మ నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసానికి చేరుకున్నారు. అనంతరం పట్టణంలోని శ్రీ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ టిడిపి జిల్లా అధ్యక్షరాలు పనబాక లక్ష్మ, ఎమ్మెల్యే డాక్టర్ నెల విజయశ్రీ లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు గురునాథం,గిండి సతీష్,బాలు శెట్టి,కుంపటి శ్రీను,పవన్ కళ్యాణ్, రెడ్డి శ్రీనివాస్, వీర మహిళలు సల్మా, హేమ, కూటమి పార్టీ నాయకులు, జనసైనికులు ఉన్నారు.

### తిరుపతి నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల

# పరిష్కార వేదికకు 35 వినతులు

**- కమిషనర్ ఎన్. మౌర్య**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికకు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో 25 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ కమిషనర్ ను కోరారు. కాగా మధురా నగర్ నందు రోడ్డు గుంతలు ఉండడంతో ఆక్రమణకు గురవుతున్నదని, రోడ్డు వేయాలని, మునిసిపల్ స్కూల్స్ లో పనిచేస్తున్న కంటింజెన్సీ వర్కర్స్ కు జీతాలు పెంచాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, భవాని నగర్ నందు పగిలిపోయిన డ్రైనేజి పైప్ లైన్ మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్ లో యూడీఎస్, త్రాగునీటి పైప్ లైన్ వసతి కల్పించాలని, _. బి. లేఔట్ నందు మ్యాన్ హోల్ సమస్య పరిష్క రించాలని, చెన్నారెడ్డి కాలనీ పంచాయతీ కార్యాలయం వద్ద చెట్టు కొమ్మలు తొలగిం చాలని, బస్టాండ్ సమీపంలోని రిలయన్స్ ఎదురుగా ఇన్న రోడ్డులో గుంతలు పూడ్చాలని, లక్ష్మపురం కూడలి వద్ద సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని, కరకంబాడీ - లీలా మహల్ డెడ్ ఎండ్ వద్ద గరుడవారధి లీక్ అవుతున్నది అరికట్టాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, ఉన్నారు.

# అమరావతిలో పవిత్ర హారతిపై టిటిడి ఈవో సమీక్ష



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమరావతిలో పవిత్ర హారతులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు సూచించారు. టిటిడి పరిపాల నా భవనంలోని ఈవో ఛాంబర్ లో టిటిడి ఉన్నతాధికారులతో ఈవో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గంగా నది తీరంలోని కాశీలో, ఉజ్జయినిలో నిర్వహిస్తున్న పవిత్ర హారతులతో పాటు ఇతర ప్రాంతాలలో ఎక్కడెక్కడ పవిత్ర హారతులు ఇస్తున్నారో టిటిడి అధికారుల కమిటీ పరిశీలించి నివేదిక రూపొందించాలని కోరారు. వేద మంత్రోచ్చారణలు, దీపాల కాంతులు, ఘంటానాదాల మధ్య పవిత్ర హారతి కార్యక్రమం భక్తులకు మరింత దైవనానుభూతిని పెంచు తుందని, టిటిడి అధికారుల కమిటీ లోతుగా అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల రాజధానులలో టిటిడి శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు ఆయా చీఫ్ సెక్రటరీలకు ఉత్తరాలు రాశామని, సదరు అధికారులతో సమన్వయం చేసుకోవా లని సూచించారు. గౌహతి, బెల్గాం ప్రాంతాలలో భూ కేటాయింపులపై సంబంధిత అధికారులతో చర్చించా లన్నారు. ఈ నెలాఖరులో వేదపారాయణ దారులకు, పోటు వర్కర్లకు వేర్వేరుగా శిక్షణ ఇచ్చేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు టిటిడిలోని 59 అనుబంధ, స్థానిక ఆలయాలలో 1004 సిసి_మెరాలు ఏర్పాటు చేయగా, ఇప్పటికే 794_మెరాలు కార్యరూపంలో ఉన్నా యని, మిగిలిన చోట్ల సిసి_మెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా, స్థానిక, అను బంధ ఆలయాలలో అన్నప్రసాద వితరణ చేసే దాతల పేర్లు ఎల్.ఈ.డీ స్క్రీన్ లలో డిస్ ప్లే అయ్యేలా చర్యలు చేపట్టా లన్నారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో శ్రీవారి ఆల యాల నిర్మాణానికి అవసరమైన భూమి కొరకు ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకో వాలన్నారు. అదేవిధంగా విద్యా శాఖ, వైద్య , న్యాయ శాఖ , ఫారెస్ట్ , ఇంజనీరింగ్ విభాగాల లో జరుగుతున్న కార్యక్రమా లను ఆయన సమీక్షించారు . ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఎఫ్.ఏ.అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టి.వి. సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగన్ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు

**ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చంద్రబాబు చొరవ.**
**దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు.**
**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం,మేజర్ న్యూస్:** జగన్ పాలనలో విద్యుత్ రంగాన్ని భ్రష్ట పట్టించడమే కాకుండా.. విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలనలో 9సార్లు విద్యుత్ చార్జీలను పెంచి దాదాపు 32 వేల కోట్ల రూపాయలు ప్రజల పై మోపాడని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ కూటం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. రైతులపై విద్యుత్ భారం పడకుండా సుమారు 4 వేల ఐదు వందల కోట్లకు పైన ప్రభుత్వమే భరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. దీంతో రాష్ట్రంలోని ప్రజలపై విద్యుత్ భారం పడదని...రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణ తీసుకొచ్చింది చంద్రబాబు అన్నారు.

**దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు**
**ప్రజలకు కూటమి ప్రభుత్వం అండ : కంచర్ల శ్రీకాంత్.**

దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయా లు తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపా లన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని, ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజా సంక్షమమే ధ్యేయంగా ఎన్నికల హామీలను మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్, కడ సభ్యులు రాజ్ కుమార్, సుగణమ్మ,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షలు కాణిపాకం వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మెటీవ్-3 పరీక్షలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఫార్మేటివ్ అసెస్మెంట్-3 పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైనట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 2939 పాఠశాలల్లో పీఏ-3 పరీక్షలు ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 3,02,172 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల అనంతరం 10వ తేదీ నుంచి సంక్రాంతి సెలవులు 18వరకు ఉంటాయని, 19వ తేదీ సోమవారం పాఠశాలలు పునఃప్రారంభ మవుతయాని తెలియజేశారు.